Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS irspublications12@gmail.com

శుక్రవారం, 09 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 62 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


# పార్లమెంటులో.. 'వక్ఫ్' ప్రకంపనలు..!!

## సెలక్ట్ కమిటీకి సవరణల బిల్లు



అన్యూహంగా కేంద్ర సర్కార్ యూటర్న్

ఎన్డీఏను చెండాడిన విపక్ష పార్టీలు..

వక్ఫ్ సవరణలకు నో..అంటే నో..

కాంగ్రెస్ ఎంపీల ఎదురు దాడి ..

వైసీపీ, మజ్లిస్.. ఒకే మాట ఒకే బాట

టీడీపీ,జేడీయూ ఎన్డీఏకు సమర్ధన

తాత్కాలికంగా గట్టెక్కిన గండం

ఎండి షఫీ అహ్మద్
సూర్య వాస్తవం, ప్రత్యేక ప్రతినిధి-

ముస్లిం 'వక్ఫ్ బిల్లు' పార్లమెంటులో పెను ప్రకంపనలు సృష్టించింది. విపక్ష ఇండియా కూటమి పార్టీలు ఈ బిల్లు సవరణలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డాయి. కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు 1995 నాటి వక్ఫ్ చట్టంలో పలు సవరణలను ప్రతిపాదిస్తూ గురువారం పార్లమెంటులో తాజా బిల్లును ప్రవేశ పెట్టింది. పార్లమెంటు వ్యవహారాలు, మైనార్టీ ఎఫైర్స్ మంత్రి కిరణ్ రిజాజు సెషన్ ప్రారంభంలోనే సభ్యుల ఆమోదం నిమిత్తం బిల్లును ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించారు. లోకసభ స్పీకర్ 'ఓం ప్రకాశ్ బిర్లా' ఈ బిల్లుపై లోకసభలో చర్చకు అనుమతించారు. చర్చలో పాల్గొన్న ఇండియా కూటమి పార్టీల ఎంపీలు బిల్లును తీవ్రంగా ప్రతిఘటిస్తూ ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ప్రకటించాయి. కాంగ్రెస్ కేరళ (అలప్పీ) ఎంపీ వేణుగోపాల్ ఈ బిల్లుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్డీఏ సర్కారు ఏక పక్షంగా బిల్లును తెచ్చే ప్రయత్నం చేస్తుందని, సెక్యులర్ విలువలు కాలరాస్తూ ముస్లిం సామాజిక వర్గ సంక్షేమాన్ని నియంత్రించే దుస్సాహసం చేస్తుందని ప్రకటించారు.

**సవరణ బిల్లుపై ఇరు కూటములు అమీతుమీ:-**
ఇండియా కూటమిలోని తృణముల్ కాంగ్రెస్ సమాజ్ వాదీ పార్టీ, ఆర్జేడీ పార్టీలు వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఎన్డీఏ సర్కారు తీరును ఎండగట్టాయి. సభా వ్యవహారాల్లో తటస్థంగా ఉ ంటూ వస్తున్న ఉన్న మజ్లిస్.. వైసీపీ, బిజేడీ పార్టీలు వక్ఫ్ సవరణ బిల్లును ప్రతిఘటించాయి. బీజేపీ సహా ఎన్డీఏ కూటమి పార్టీలు బిల్లును సమర్థించాయి. ఎన్డీఏ కూటమిలో కొనసాతున్నప్పటికీ.. జాతీయ స్థాయిలో ముస్లిం సామాజిక వర్గ ప్రయోజనాల పరిరక్షణ విషయంలో కేంద్ర సర్కారుతో రాజీపడబోమని ప్రకటించిన తెలుగుదేశం పార్టీ, జేడీయూ పార్టీలు పార్లమెంటులో బిల్లును తమదైన పద్ధతిలో సమ ర్థించాయి. టీడీపీ అధిష్టానం అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ చేత బిల్లుపై పున:పరిశీలన జరగాలని పార్ల మెంటులో చెపించి, తాను నమ్మించిన మైనార్టీ వర్గాలను మెప్పించే ప్రయత్నం చేసింది.

వక్ఫ్ సవరణపై నిప్పులు చెరిగిన ఎంపీ ఓవైసీ :-
మజ్లిస్ అధినేత హైద్రాబాద్ మిగతా 3లో..

## వక్ఫ్ సవరణ బిల్లును అడ్డుకోండి

జమాతే ఇస్లామీ హింద్ వినతి

విజయవాడ ఎంపీతో భేటీ

సమన్వయ పర్చిన మైనార్టీ నేత ఫతావుల్లా

సూర్యవాస్తవం,ప్రత్యేక ప్రతినిధి:
పార్లమెంట్లో ప్రవేశపెడు తున్న వక్ఫ సవరణ బిల్లును అడ్డుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతాఉల్లాహ్ నేతృత్వంలో జమాతే ఇస్లామి హింద్ మిగతా 3లో..





# ప్రజల భాగస్వామ్యంతో త్వరలో జన్మభూమి-2

## పార్టీకోసం కష్టపడ్డవారికి నామినేటెడ్ పదవులు

త్వరలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమం

వైసిపి ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని నిర్ణయం

పోలవరం, అమరావతి నిర్మాణాలపై చర్చ

తెలంగాణలో పార్టీ బలోపేతంపైనా దృష్టి

టీడీపీ పొలిట్‌బ్యూరో సమవేశంలో కీలక నిర్ణయాలు

అమరావతి,ఆగస్ట్8(సూర్య వాస్తవం):
టీడీపీ పొలిట్‌బ్యూరో సమవేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది.. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పొలిట్ బ్యూరో సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు.. కార్యకర్తలకు నామినేటెడ్ పదవులిచ్చి వారికి సముచిత స్థానం కల్పించాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించిందన్నారు.. పార్టీ కోసం పని చేసిన నేతలు.. కార్యకర్తలను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కోసం పని చేసినవారి జాబితా ఇప్పటికే పార్టీ వద్ద ఉంది. పార్టీ బలోపేతం కోసం పని చేసిన కార్యకర్తలకు మంచి స్థానం కల్పించే దిశగా కసరత్తు చేస్తున్నాం. మిగతా 2లో..

### జన్మభూమి-2 ప్రారంభించేందుకు సన్నాహాలు

త్వరలోనే నామినేటెడ్ పోస్టులభర్తీ

55రోజుల కూటమి పాలనపైనా చర్చ

పోలిట్‌బ్యూరో భేటీ విశేషాలు వెల్లడించిన సోమిరెడ్డి

అమరావతి,ఆగస్ట్8(సూర్య వాస్తవం):
జన్మభూమి కార్యక్రమాలు తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. జన్మభూమి కార్యక్రమంపై టీడీపీ పొలిబ్యూరో సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో జన్మభూమి-2 కార్యక్రమం మొదలు కానున్నట్లు తెలిపారు. జన్మభూమి 2 కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలీట్ బ్యూరోలో 55 రోజుల పాలనపై చర్చించినట్లు తెలిపారు. వర్షాలతో మిగతా 3లో..

## రాష్ట్రంలో విత్తనాల కొరత లేకుండా చర్యలు

వరద ప్రభావిత రైతులకు 36 కోట్ల ఇన్ పుట్ సబ్సీడీ

ఉద్యాన పంటల ఉత్పత్తి పెరిగేలా చర్యలు

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించాలని నిర్ణయం

వ్యవసాయ అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,ఆగస్ట్8(సూర్య వాస్తవం):
రాష్ట్రంలో విత్తనాల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.. రాష్ట్రంలో సాగవుతున్న ప్రాంతాన్ని వంద శాతం ఈ క్రాపింగ్ కింద నమోదు చేయాలని స్పష్టం చేశారు.. జులై నెలలో వరదల వల్ల ప్రభావితమైన రైతులకు 36 కోట్ల ఇన్ పుట్ సబ్సీడీని రాష్ట్ర విపత్తు నిధి నుంచి మంజూరు చేయాలని ఆదేశించారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని పెంచాలని క్లారిటీ ఇచ్చారు.. ప్రస్తుతం రాష్ట్రంలో 140 డ్రోన్లు మాత్రమే వినియోగిస్తున్నామని వెల్లడించారు అధికారులు. ఇక, కరవు ప్రాంతాల్లో మాయిశ్చర్ ను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా పరిశీలన చేసి చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు.. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో ఉద్యాన పంటల ఉత్పత్తి పెరిగేలా చర్యలు చేపట్టాల్సిందిగా సూచించారు. ఇక, మైక్రో ఇరిగేషన్ మాన్యుఫాక్చరింగ్ పార్కు ఏర్పాటుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు నాయుడు.. నిమ్మ, టమాటా, మామిడి వంటి ఉత్పత్తుల విలువ జోడించే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించాలన్న సీఎం. ఈ ఉత్పత్తుల ఎగుమతులకు ఎయిర్ కార్గో సేవల్ని అందించేలానూ చూడాలని స్పష్టం చేశారు.. త్వరలోనే ప్రారంభించనున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమం అమలుపై మిగతా 2లో..

### అవయవదాతలకు గౌరవప్రద వీడ్కోలు

ప్రభుత్వం తరఫున అంతిమ సంస్కారాలు

ఉత్తర్వులు జారీచేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి,ఆగస్ట్8(సూర్య వాస్తవం):
బ్రెయిన్ డెడ్ అయి అవయవదానం చేసే జీవన్మృతులకు ప్రభుత్వం తరుపున అంత్యక్రియలు జరుపాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మిగతా 2లో..

### కేంద్రమంత్రి రామ్మోహన్ తనదైన శైలిలో ముందుకు..

మంత్రి రామ్మోహన్ సంతృప్తికర సమాధానం అభినందించిన స్పీకర్ ఓం బిర్లా

న్యూఢిల్లీ,ఆగస్ట్8(సూర్య వాస్తవం): లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంతృప్తికరంగా సమాధానం ఇచ్చిన యువమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును స్పీకర్ ఓం బిర్లా అభినందించారు. మంత్రి సమాధానం సమగ్రంగా ఉందని అన్నారు. తండ్రి ఎర్రన్నాయుడు మరణానంతరం 26 సంవత్సరాలకే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన యువనేత. టీడీపీలో మిగతా 2లో..

# మెజార్టీ లేకున్నా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి పోటీ

సిఎం స్థాయిలో ఉన్న వ్యక్తే కొనుగోళ్లకు ఎత్తులు

చంద్రబాబుకు విలువలు లేవు..ఆ దుర్మార్గుడితో పోరు

చంద్రబాబులా హామీ ఇచ్చివుంటే మనమే గెలిచే వాళ్లం

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ భేటీ



అమరావతి,ఆగస్ట్8(సూర్య వాస్తవం):
ఎమ్మెల్సీ ఎన్నికలో మెజార్టీ లేకుండా టీడీపీ పోటీచేస్తుందంటే దాని అర్థం ఏంటి?.. కొనుగోలుచేసి ఎమ్మెల్సీ ఎన్నికలో గెలవాలని చూస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన ఉ మ్మడి విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నర్సీపట్నం, పెందుర్తి, పాయకరావుపేట నియోజకవర్గ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో నియోజకవర్గం ఎంపీటీసీ, జడ్పీటీసీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. సీఎం స్థానంలో మిగతా 2లో..

## యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

రెపోరేటులో మార్పులేదన్న ఆర్‌బిఐ

యూపిఐ చెల్లింపుల్లో 5లక్షల వరకు అనుమతి

ఇక గంటల్లోనే చెక్కుల క్లీయరెన్స్

ప్రక్రియలో మార్పులకు ఆర్‌బిఐ సిద్ధం

వివరాలు వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్‌దాస్

ముంబై,ఆగస్ట్8(సూర్య వాస్తవం):విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్పులు చేర్పులు చేయకుండా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. పరపతి విధాన కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. మిగతా 2లో..

### జపాన్‌ను వణికించిన భారీ భూకంపం

రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 7.1గా నమోదు

సునామీ హెచ్చరికలు జారీ

టోక్యో,ఆగస్ట్8(సూర్య వాస్తవం):
జపాన్‌ను భారీ భూకంపం వణికించింది. దీంతో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. గురువారం దక్షిణ తీర ప్రాంతంలో క్యుషు ద్వీపం సమీపంలో ఇది సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 7.1గా నమోదైందని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. మిగతా 2లో..



### బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూత

కోల్‌కతా,ఆగస్ట్8(సూర్య వాస్తవం):
పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టు శిఖరం బుద్ధదేవ్ భట్టాచార్జీ (80) తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా శ్వాసకోస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన.. కోల్‌కతాలోని మిగతా 2లో..



# ఏనుగుల దాడి నుంచి కాపాడండి

కుంకీ ఏనుగులను పంపి.. నిలువరించండి

కర్నాటక అటవీమంత్రికి పవన్ వినతి

అడవులను నరికి స్మగ్లింగ్ చేసేలా సినిమాలు

గతంలో అడవులను కాపాడేలా హీరోయిజం

పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలతో వైరల్ అవుతున్న విమర్శలు

పుష్పలో బన్నీ పాత్ర గురించే అంటూ కామెంట్లు

ఎవరినీ ఉద్దేశించి కాదంటూ నాదెండ్ల వివరణ



బెంగుళూరు,ఆగస్ట్8(సూర్య వాస్తవం):
చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలో ఏనుగుల బీభత్సం సృష్టించి, ఆస్థి, ప్రాణ నష్టం చేస్తున్న క్రమంలో ఏనుగుల మందలను తరిమేందుకు, కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను పంపించాలని కర్ణాటక రాష్ట్రాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరారు. ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడేందుకు పవన్ బెంగళూరు వెళ్లారు. కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో భేటీ అయ్యారు. చిత్తూరు జిల్లా పరిధిలోను, పార్వతీపురం ప్రాంతంలోను ఏనుగులు ఊళ్ళ మీదకు వచ్చి పంటలు నాశనం చేస్తున్నాయని, ప్రాణ హాని కలిగిస్తున్నాయని, ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి మిగతా 3లో..



## రేషన్ కేటాయింపుల్లో ఎపికి అన్యాయం

విబజన నాటి నుంచే పొరపాట్లు జరిగాయి

రాష్ట్రంలో 1.47 కోట్ల కుటుంబాలకు రేషన్ సరఫరా

లక్ష టన్నుల కందిపప్పు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం

ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసిన నాదెండ్ల మనోహర్

న్యూఢిల్లీ,ఆగస్ట్8(సూర్య వాస్తవం):
ఆంధ్రప్రదేశ్‌కు లక్ష టన్నుల కందిపప్పు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మిగతా 2లో..

## బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

తన నివాసంలో కన్నుమూశారు. గతేడాది న్యుమోనియా సోకడంపాటు పలు అనారోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో తరుచూ ఆస్పత్రికి వెళ్లి వస్తుండేవారు. అయితే గురువారం నాడు ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు లోనైన బుద్ధదేవ్ మృతిచెందారు. పెద్దాయన ఇకలేరన్న వార్తతో కుటుంబ సభ్యులు, అభిమానులు, సీపీఎం కార్యకర్తలు, నేతలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కాగా.. భట్టాచార్జీకి భార్య మీరా, కుమారుడు సుచేతన్ ఉన్నారు. మార్చి1, 1944న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన బుద్ధదేవ్.. కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో ఉన్నత చదువులు చదివారు. బెంగాల్ సాహిత్యం చదివిన ఆయన.. ఉపాధ్యాయుడిగా కెరీర్ మొదలుపెట్టారు. ఇక ప్రజాసేవే లక్ష్యంగా 1966 రాజకీయాల్లోకి వచ్చి.. పలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 1968లో జరిగిన వియత్నాం ఉద్యమానికి మద్దతు ఇచ్చారు. ఈ క్రమంలోనే.. 1968లో యువజన విభాగం అయిన డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ప్రమోద్ దాస్‌గుప్తా.. బుద్ధదేవ్‌కు గురువు అని చెప్పుకుంటూ ఉంటారు. 1977లో కాశీపూర్-బెల్గాచియా నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. మొదటిసారే గెలవడమే కాదు.. సమాచార శాఖా మంత్రిగా పదవి కూడా దక్కించుకున్నారు. 1982లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోసిపూర్ నియోజకవర్గం నుంచి 1982లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత.. 1984లో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు.1987లో జాదవ్‌పూర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈసారి కూడా.. మొదటిసారి మాదిరిగానే సమాచార శాఖ మంత్రిగా పనిచేశారు. 1991లో సమాచార శాఖతో పాటు సాంస్కృతిక వ్యవహారాలు, పట్టణాభివృద్ధి, మునిసిపల్ వ్యవహారాల శాఖలకు మంత్రిగా తన కర్తవ్యాలను నిర్వర్తించారు. అలా పార్టీకి విధేయుడిగా ఉండటంతో పాటు.. పోటీచేసిన నియోజకవర్గానికే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈయనపైన అవినీతి ఆరోపణలు కూడా ఉన్నాయని అప్పట్లో పెద్ద చర్చే జరగడం.. కొన్ని నెలల వ్యవధిలోనే తిరిగి జ్యోతిబసు మంత్రివర్గంలో చేరారు. 1996 ఎన్నికల్లో గెలిచిన తర్వాత జ్యోతిబసుకు అనారోగ్యంతో బాధపడుతుండటంతో నాడు సీనియర్‌గా ఉన్న భట్టాచార్జీకి డిప్యూటీ సీఎం, హోం శాఖ కూడా బాధ్యతలు కూడా అప్పగించారు. 2000లో బసు రాజకీయాలకు దూరమైన తర్వాత బుద్ధదేవ్ దశ తిరిగింది. ఆ తర్వాత పార్టీకి అన్నీ తానై 2001 ఎన్నికల్లో పార్టీని గెలిపించి.. తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత జరిగిన 2006 అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీపీఎం గెలుపులో ప్రధానపాత్ర పోషించారు. దీంతో రెండోసారి సీఎంగా ఎన్నికయ్యారు. అలా.. జ్యోతిబసు తర్వాత ముఖ్యమంత్రిగా మంచి పేరు సంపాదించుకున్న భట్టాచార్జీ.. నాడు తీసుకున్న కొన్ని నిర్ణయాలు, సంస్కరణలతో పార్టీ ఓటమిని చవిచూసింది. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినప్పటికీ సాధారణ జీవితాన్నే గడుపుతూ వచ్చారు. బాలీగంజ్‌లోని చిన్న ఇంట్లోనే నివసించడం, సీఎంగా కూడా ఇక్కడ్నుంచే విధులు నిర్వర్తించడం ఈయన ప్రత్యేకత. ఆఖరికి అదే ఇంటిలోనే తుదిశ్వాస కూడా విడిచారు. సాధారణ కార్యకర్తతో మొదలైన ఆయన జీవితం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే వరకూ వెళ్లింది. రెండు దఫాలుగా సీఎంగా పనిచేసిన భట్టాచార్జీ రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. జ్యోతిబసు తర్వాత రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఈయన పేరు ఎక్కువగా వినిపించేది. 34 ఏళ్ల పాటు పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్ట్ పాలన సాగగా.. ఇందులో బుద్ధదేవ్ పాత్ర కీలకం. మమతాబెనర్జీ నేతృత్వంలోని తృణముల్ కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం సాధించినప్పుడు 2011 ఎన్నికల్లో భట్టాచార్జీ సీపీఎంకు అన్నీ తానై ముందుకు నడిపించారు. ఈయన హయాంలో జరిగిన సింగూర్ టాటా నానో వివాదం, నందిగ్రామ్ హింస ఎప్పటికీ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేరని చెబుతుంటారు. ఇదిలా ఉంటే జనవరి 2022లో నాటి కేంద్ర మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను అందించగా.. అవార్డును తిరస్కరించారు. ఆయన మృతికి కమ్యూనిస్ట్ నేతలు సతాపం ప్రకటించారు.

## యథాతథంగా ద్రవ్య పరపతి విధానం

మొదటిపేజీ తరువాయి..

ఈ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కూడా రెపో రేటును ఆర్‌బీఐ యథాతథంగా కొనసాగిస్తూ వస్తోంది. ఆర్‌బీఐ బెంచ్‌మార్క్ వడ్డీ రేటును యథాతథంగా కొనసాగించడం ఇది 9వ సారి కావడం గమనార్హం. ద్రవ్యోల్బణం, వృద్ధి అనేవి రెండూ కూడా సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి. అయినప్పటికీ ఆహార ధరల విషయమంలో అప్రమత్తత అవసరమని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంపీసీ తొలిసారిగా సమావేశమైంది. మొత్తంగా చూస్తే ఇది 50వ సమావేశం. ఈ సమావేశంలో మానిటరీ పాలసీ కమిటీలోని ఆరుగురిలో నలుగురు పాలసీ రేటును యథాతథంగా ఉంచాలనే నిర్ణయానికి అనుకూలంగా ఓటు వేశారని శక్తికాంత దాస్ చెప్పారు. ముఖ్యంగా.. సెంట్రల్ బ్యాంక్ నుంచి బ్యాంకులు డబ్బు తీసుకునే రేటు. రెపో రేటు స్థిరంగా ఉండటంతో మన రుణ వాయిదాలో ఎలాంటి మార్పులు చేర్పులు ఉండబోవు. రెపో రేటు తగ్గితే మన హోమ్ లోన్, పర్సనల్ లోన్, కార్ లోన్ వాయిదా తగ్గుతుంది. ఆర్‌బీఐ చివరిసారిగా గతేడాది ఫిబ్రవరిలో రెపో రేటును మార్చింది. ఆ తర్వాత 0.25 శాతం పెరిగి 6.50 శాతానికి చేరుకుంది. ఆహార పదార్థాల ధరలు పెరగడంతో ఏప్రిల్ - మే వరకూ స్థిరంగా ఉన్న ద్రవ్యోల్బణం.. జూన్‌లో మళ్లీ పెరిగింది. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం కాగా.. ఒకటి, రెండు, నాలుగో త్రైమాసికంలో 7.2 శాతం, మూడో క్వార్టర్‌లో 7.3 శాతంగా ఉండే అవకాశం. ఆహార ద్రవ్యోల్బణం అనేది నైరుతి రుతుపవనాల కారణంగా దిగొచ్చే అవకాశం ఉంది. 2024-25లో ద్రవ్యోల్బణం 4.5 శాతం.. రెండో త్రైమాసికంలో 4.4శాతం.. మూడో త్రైమాసికంలో 4.7శాతం .. నాలుగో త్రైమాసికంలో 4.3 శాతంగా ఉండవచ్చు. భారత కరెన్సీ రూపాయి మారకం విలువ విషయానికి వస్తే.. పరిమిత శ్రేణిలోనే ఉంది. భారత విదేశీ మారక నిల్వలు ఆగస్టు రెండు నాటికి రికార్డ్ స్థాయిలో 675 బిలియన్ డాలర్లకు చేరవచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు ఒకవైపు పెరుగు తుంటే.. బ్యాంకుల డిపాజిట్లు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు క్రెడిట్ డిమాండ్‌ను అందుకోవ దంలో ఇబ్బంది పడుతున్నాయి. వ్యక్తిగత రుణ వితరణలో గణనీయ వృద్ధిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. టాపప్ లోన్లు, బంగారు రుణాలను ఇవ్వడంలో ఆర్థిక సంస్థలు పెద్దగా నిబంధనలను పాటించడం లేదు. ఇలాంటి వాటిని అరి కట్టాలి. ఇక ఆర్బీఐ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ట్యాక్స్ టాక్స్ పేమెంట్లపై యూపీఐ లిమిట్‌ను పెంచుతూ నిర్ణయం తీసున్నారు. గతంలో రూ. లక్ష రూపాయలు ఉండే యూపీఐ లిమిట్‌ను రూ.5 లక్షలకు పెంచినట్టు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. అంటే ఇప్పుడు యూపీఐ ద్వారా ఒకేసారి రూ. లక్ష వరకూ చెల్లించవచ్చు. కేవలం కొద్ది గంటల్లోనే చెక్ క్లియరెన్స్‌కు చర్యలు తీసుకోవాలని ఆర్‌బీఐ గవర్నర్ ప్రతిపాదించారు. పాత ఇంటి రుణంపై అదనపు రుణం తీసుకుంటున్న తీరుపై శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై ట్యాక్స్ చెల్లించేవారు రూ.5 లక్షల వరకూ ఎలాంటి ఇబ్బందీ లేకుండా యూపీఐతోనే చేయవచ్చు. దీనికి ఎలాంటి అదనపు చార్జీలు వేయరు. చెల్లింపులు డెబిట్ లేదంటే క్రెడిట్ కార్డులతో చేస్తే మాత్రం కొంత చార్జీలు పడతాయి. ఆర్బీఐ ఇలా చార్జీలు పెంచడమనేది కొత్తేమీ కాదు.. గతంలోనూ పలు మార్లు పెంచింది. అంతకుముందు 2023 డిసెంబర్‌లోనే హాస్పిటల్, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ వంటి వాటికి చేసే యూపీఐ పేమెంట్ లిమిట్‌ను ఆర్బీఐ రూ. 5 లక్షలకు పెంచింది. ప్రస్తుతం పన్ను చెల్లింపుల పరిమితిని కూడా పెంచేసింది. సాధారణ యూపీఐ ట్రాన్సాక్షన్ లిమిట్ విషయంలో మాత్రం మార్పేమీ చేయలేదు. అది గరిష్టంగా రూ. లక్ష మాత్రమే ఉంది. డిజిటల్ యుగంలోనూ బ్యాంకింగ్ సేవల్లో ఏదైనా ఆలస్యం అవుతోందీ అంటే అది చెక్కుల క్లియరెన్సే అని చెప్ప తప్పదు. ఎవరైనా తమ పేరు మీద చెక్కు ఇస్తే దాన్ని నగదు రూపంలో మార్చుకోవడానికి ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది.

ఇతర మార్గాల్లో సత్వరమే నగదు లభిస్తున్న ఈ రోజుల్లో చెక్కులు మాత్రం రోజుల గడువు తీసుకుంటున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దీనిపై దృష్టిసారించింది. కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ జరిగేలా సంబంధిత పక్రియలో కీలక మార్పును ప్రకటించింది. ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా చెక్కులకు సంబంధించి ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ ప్రకటన చేశారు. చెక్కుల క్లియరెన్సుకు ప్రస్తుతం టీ-1 విధానం అమలవుతోందని చెప్పారు. దీన్ని కొన్ని గంటలకు తగ్గించాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ప్రస్తుతం అవలంబిస్తున్న చెక్ ట్రంకేషన్ సిస్టమ్ విధానంలో మార్పులు చేయనున్నారు. బ్యాచ్‌ల వారీగా ప్రాసెసింగ్ కాకుండా.. ఇకపై 'ఆన్ రియలైజేషన్ సెటిల్‌మెంట్' విధానాన్ని అవలంబించనున్నట్లు చెప్పారు. బ్యాంకు పని గంటల్లో చెక్కును స్కాన్ చేసి, ప్రజెంట్ చేసి, కొన్ని గంటల్లోనే పాస్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. దీనివల్ల కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ పూర్తవుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలను త్వరలో జారీ చేయనున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. వినియోగదారుల బ్యాంకింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇక నిరంతర చెక్ క్లియరెన్స్‌ను చేపట్టాలన్నారు.

## రేషన్ కేటాయింపుల్లో ఎపికి అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన అనంతరం నాదెండ్ల మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి రేషన్ కార్డుల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించే ఎన్ఎఫ్ఎస్ఏ ప్రకారం ఏపీకి చాలా అన్యాయం జరిగింది. విభజన జరిగినప్పుడు జనాభా ప్రాతిపదికన కాకుండా.. 2001 సెన్సెస్ ప్రకారం కేటాయించారు. దీంతో ఏపీకి రేషన్ కార్డులు బాగా తగ్గిపోయాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1.47 కోట్ల కుటుంబాలకు ఆటంకం లేకుండా ప్రతినెలా రేషన్ సరఫరా చేస్తున్నాం. గిడ్డంగుల నిర్మాణానికి సహకారం అందించాలని, పౌరసరఫరాలశాఖకు



రావాల్సిన నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరాం అని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఢిల్లీలో ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీని నాదెండ్ల మనోహర్ గురువారం నాడు కలిశారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినతి పత్రం అందజేశారు. రాష్ట్రానికి కందిపప్పు కేటాయింపులు చేయాలని నాదెండ్ల మనోహర్ కోరారు. ఏపీలో ప్రస్తుతం ఉన్న ఎన్ఎఫ్ఎస్ఏ కవరేజీ కాకుండా లబ్ధిదారుల కవరేజీని మరింత పెంచాలని అడిగారు. రాష్ట్రంలో మరో 8 ప్రైస్ రిపోర్టింగ్ కేంద్రాలను పెంచేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ధరల స్థిరీకరణకు రూ.532 కోట్ల ధరల స్థిరీకరణ నిధులను కేటాయించాలని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన రూ.1187 కోట్ల పెండింగ్ నిధులను వీలైనంత త్వరగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కందిపప్పు కొరత ఎక్కువగా ఉందని చెప్పారు. ఏపీలో కిలో కందిపప్పు రూ.150లకు అందిస్తున్నామని అన్నారు. లక్ష మెట్రిక్ టన్నుల కందిపప్పు కేటాయించాలని.. కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని కోరామని తెలిపారు. ధాన్యం నిల్వ, గిడ్డంగుల నిర్మాణం కోసం కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో సింహభాగం ఇవ్వాలని కోరామని చెప్పారు.

1.47 లక్షల రేషన్ కార్డులకు రేషన్ అందిస్తున్నామని వివరించారు. కేంద్ర రాష్ట్ర మార్కెటింగ్ శాఖలు నిర్వహించే ప్రైస్ మనిటరింగ్ సెంటర్లను ప్రస్తుతం ఉన్న 5 నుంచి 13 పెంచాలని కోరామన్నారు. రాష్ట్రంలో 11 సీలో గోడౌన్ల నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలన్నారు.

కందిపప్పు ఇతర దేశాల నుంచి కేంద్రం దిగుమతి చేసుకుంటుందని అన్నారు. నవంబర్ నాటికి కందిపప్పు సమస్య పరిష్కరిస్తామని కేంద్రమంత్రి తెలిపారని అన్నారు. కందిపప్పు సమస్య తాత్కాలికంగా వచ్చిందని..రైతులు పంట పండిస్తే ధాన్యం కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో త్వరలో కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తామని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరిగిందని చెప్పారు. రైతుల నుంచి పంట సేకరించి డబ్బు ఇవ్వలేదని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ. 1674 కోట్లను రైతులకు చెల్లిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రూ.1000 కోట్లు ఇచ్చామన్నారు. సోమవారం మరో రూ. 674 కోట్లను చెల్లించబోతున్నామని వెల్లడించారు. డోర్ డెలివరీ రేషన్ అంటూ రూ.1800 కోట్లు గత ప్రభుత్వం వృథా చేసిందని ధ్వజమెత్తారు. డోర్ డెలివరీ రేషన్‌పై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అర్హత ఉన్నవారికి రేషన్ కార్డులు ఇస్తాం..టా÷-గ్గ÷ట్ అంటూ ఏమి లేదని స్పష్టం చేశారు. రేషన్ బియ్యాన్ని గ్రీన్ ఛానల్ ద్వారా అక్రమ తరలింపు చేశారని మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఈ అంశాలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. అలాగే ఢిల్లీలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ ఎస్ పూరిని మంత్రి నాదెండ్ల మనోహర్ కలిశారు. ఏపీలో ప్రస్తుతం ఉన్న 60 లక్షల దీపం కనెక్షన్లను పీఎమ్‌యూవై పథకం కింద వచ్చే విధంగా మార్పిడి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సీఎం చంద్రబాబు రాసిన లేఖను కేంద్రమంత్రికి అందజేశారు. ఈ అంశాన్ని పరిశీలించి, చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీని కలిశానని చెప్పారు. ఉజ్వల స్కిమ్‌లో ఏపీకి నష్టం జరుగుతుందని కేంద్రమంత్రికి తెలిపానని అన్నారు. ఏపీకి విభజన వల్ల నష్టం జరిగిందని.. న్యాయం చేయాలన్న భావన కేంద్ర పెద్దల్లో కనిపిస్తుందని అన్నారు. కేంద్రమంత్రులను కలిసి రాష్ట్ర సమస్యలు తెలిపేందుకు ఎంపీలు, అధికారులు వారి సహకారాన్ని అందించారని వివరించారు. రాష్ట్ర అంశాల పరిష్కారానికి కేంద్రం సుముఖంగా ఉందని చెప్పారు.

### మెజార్టీ లేకున్నా ఎమ్మెల్సీ ఎన్నికల్లో
# టిడిపి పోటీ

మొదటిపేజీ తరువాయి..

ఉన్న వ్యక్తి ఏం చేస్తున్నాడన్నదానిపై సమాజం చూస్తుంది. కాని చంద్రబాబులో అలాంటి విలువలు లేవు. చంద్రబాబు లాంటి దుర్మార్గుడితో యుద్ధంచేస్తున్నాం. 2024 ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలను మోసం చేశాడు. సూపర్ సిక్స్ హామీ ఇచ్చాడు, కాని మోసం చేస్తున్నాడు. నీకు రూ.15వేలు, నీకు రూ.18వేలు అని ప్రచారం చేశాడు. ఎన్నికల్లో చంద్రబాబులా హామీలు ఇవ్వాలని నాపై ఒత్తిడి తెచ్చారు. మనం అబద్ధాలు చెప్పి, ఆ కిరీటాన్ని మనం నెత్తిన పెట్టుకుంటే మనకు ఏం సంతృప్తి వస్తుంది అంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు.

కార్యకర్తల నుంచి, ఎమ్మెల్యేల వరకూ తిరిగి గ్రామాల్లో తిరిగే పరిస్థితి ఉంటుందా?. జగన్ మాట చెప్పాడు, కాని అమలు చేయలేదనే మాట అనిపించుకోకూడదు. మన పార్టీ పేరు చెప్తే కార్యకర్తలు, నాయకులు కాలర్ ఎగరేసుకునేలా ఉండాలి. అందుకే నేను మోసపూరిత హామీలు ఇవ్వలేదు. 2014లో చంద్రబాబు కూడా ఇలాంటి హామీలు ఇచ్చి, మాట తప్పాడు. ఇది ప్రజలకు అర్థమైంది, అందుకే 2019లో ఆయన డిపాజిట్లు గల్లంతయ్యాయి. 2019లో మనం అధికారంలోకి వచ్చి ఇచ్చిన ప్రతిమాటనూ నిలబెట్టాం. ఇవ్వాల్టికీ ప్రజల దగ్గరకు వెళ్లి మనం ఇది చేశామని చెప్పుకోగలిగాం' అని వైఎస్ జగన్ చెప్పారు.కష్టకాలంలో మనం ఎలా ఉంటున్నామనేది ప్రజలు చూస్తారు. ప్రజలకు మనకు శ్రీరామ రక్షగా ఉంటారు. విలువలు కోల్పోయిన రోజు మనకు ప్రజలనుంచి ప్రశ్నలు ఎదురవుతాయి. విలువలు, విశ్వసనీయతగా మనం అడుగులేశాం. కష్టాలు లేకుండా ఏదీ ఉండదు. చీకటి తర్వాత వెలుగు రాక మానదు. పలానా వాడు మన నాయకుడు అని చెప్పుకునే రీతిలో మనం ఉండాలి. జగన్ గురించి మాట్లాడితే ఎవరిని అడిగినా.. పలావు పెట్టాడు అంటారు. చంద్రబాబు గురించి అడిగితే.. బిర్యానీ పెడతానని మోసం చేశాడని అంటున్నారు. ఇప్పుడు పలావు పోయింది.. బిర్యానీ పోయిందని అంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. స్కూళ్లు, ఆస్పత్రులను నిర్వీర్యం చేస్తున్నారు. రైతులంతా ఇబ్బందులు పడుతున్నారు. గడపవద్దకే మనం సేవలు అందిస్తే ఇప్పుడు టీడీపీ నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. పాలన దెబ్బతింది, లా అండ్ ఆర్డర్ దెబ్బతింది. వ్యవసాయం దెబ్బతింది. చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ అబద్ధాలు, మోసాలని తెలిపోతున్నాయి. మీ జగన్ సీఎంగా ఉండి ఉంటే అమ్మ ఒడి, రైతుభరోసా, విద్యాదీవెన, వసతి దీవెన, సున్నావడ్డీ, మత్స్యకార భరోసా అంది ఉండేది. మీ జగన్ సీఎంగా ఉండి ఉంటే.. కాలెండర్ ప్రకారం పథకాలు వచ్చేవి. తేడాను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రజలకు మనం దగ్గరంగా ఉంటే చాలు. ప్రజలే చంద్రబాబును నామరూపాల్లేకుండా చేసే పరిస్థితి వస్తుంది' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వేధింపులు ఎదుర్కొంటున్న ప్రతి కార్యకర్తకూ నేను భరోసా ఇస్తున్నాను. వీటిని ఎదుర్కొని ఉన్నప్పుడు ప్రజలు మనల్ని కచ్చితంగా ఆదరిస్తారు. రాజకీయ వేధింపుల్లో భాగంగా నన్ను 16 నెలలు జైలుకు పంపారు. కాని ప్రజలకోసం మనం చేసిన పోరాటాలతో మళ్లీ మంచి స్థానంలో పెట్టారు. ఈ విషయాన్ని అందరూ దృష్టిలో పెట్టుకోవాలి. ధనబలం, అధికార బలంతో చంద్రబాబు దారుణాలు చేస్తున్నాడు. దీన్ని ప్రజలు గమనిస్తున్నారు. అధర్మం, అన్యాయం సాగదన్న సందేశం ఇవ్వాలి. ప్రతి ఒక్కరినీ కొనలేరనే మెసేజ్ పంపాలి' అని వైఎస్ జగన్ సూచించారు. విశాఖపట్నం స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో అన్యాయంగా వ్యవహరించారు. వైఎస్సార్‌సీపీకి చుక్కెదురు అంటూ ఈనాడు పత్రిక ఏదో ఘనకార్యం జరిగినట్టుగా రాసింది. మెజార్టీలేని చోట ప్రలోభాలు పెట్టి, పోలీసులతో భయపెట్టి ఓట్లు వేయించుకున్నందుకు ఘనకార్యమా?. దొంగతనం, హత్యలు చేస్తే దాన్ని కూడా ఘనకార్యంగా రాసే స్థితిలో ఉన్నారు. చంద్రబాబు ఇలాంటి చెత్త కార్యక్రమాలు చేస్తున్నా కూడా ఘన కార్యాలుగా రాస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం ఇచ్చే తీర్పు చాలా కీలకం అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.చంద్రబాబుకు న్యాయం, ధర్మం రెండూ లేవు. తన స్వార్థం కోసం ఏమైనా చెబుతాడు.. చేస్తాడు. అలాంటి దుర్మార్గ వ్యక్తితో మనం యుద్ధం చేస్తున్నాం. విలువలు, విశ్వసనీయతే మనకు ఎప్పుడూ బలం అని వైఎస్ జగన్ అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో నర్సీపట్నం, పెందుర్తి, పాయకరావుపేట నియోజకవర్గాలకు చెందిన ఎంపీటీసీ, జడ్పీటీసీలతో మాజీ సీఎం జగన్ సమావేశం అయ్యారు. తొలుత నర్సీపట్నం నియోజకవర్గ పార్టీ ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్, ఆ తర్వాత పెందుర్తి, పాయకరావు పేట నియోజకవర్గాల పార్టీ ప్రతినిధులతో మాట్లాడారు. ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ ఉంది. మన పార్టీ నుంచి 600కు పైగా జడ్పీటీసీలు, ఎంపీటీసీలు ఉంటే, అదే తెలుగుదేశం నుంచి గెల్చిన వారు 200కు పైబడి మాత్రమే ఉన్నారు. మనకు వాళ్లకు మధ్య 387 స్థానాల తేడా ఉంది. అంత తేడా ఉన్నప్పుడు మామూలుగా సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అక్కడ పార్టీ నుంచి అభ్యర్థిని పెట్టకూడదు. కానీ, అక్కడ టీడీపీ పోటీ చేస్తోంది అంటే దానర్థం.. ప్రజాప్రతినిధుల కొనుగోలుకు సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లేనని అన్నారు. సీఎంగా ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. ఆ వ్యక్తికి ధర్మం, న్యాయం అనే పదాలకు అర్థం తెలిసి ఉండాలి. ఆ స్థాయి వ్యక్తి అడుగులు వేసేటప్పుడు.. సమాజం మనల్ని చూస్తుంది కాబట్టి, మనం ఏం చేస్తున్నాం అన్నది ఆలోచన చేయాలి. కానీ ఆయనకు అవేమీ లేవు. దురదృష్టవశాత్తూ మనం చంద్రబాబునాయుడు అనే దుర్మార్గుడితో యుద్ధం చేస్తున్నాం అని అన్నారు.

### ప్రజల భాగస్వామ్యంతో త్వరలో
# జన్మభూమి-2

మొదటిపేజీ తరువాయి..

సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నాం అన్నారు.. ఇక, పోలవరం, అమరావతి నిర్మాణాలపై చర్చ జరిగింది. ఈ రెండు ప్రాజెక్టులను గత ప్రభుత్వం విధ్వంసం చేసింది. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రానికి జరిగే మేలు గురించి చర్చించాం.. కేంద్రం అందించిన సాయంపై పొలిట్ బ్యూరో హర్షం వ్యక్తం చేసిందన్నారు. మరోవైపు.. టీడీపీ హయాంలో పెండింగులో ఉన్న నీరు-చెట్టు బిల్లుల చెల్లింపులపై చర్చించామన్నారు పల్లా శ్రీనివాస్ రావు.. వైసీపీ చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే అంశం మీద మాట్లాడుకున్నామని వెల్లడించారు.. వైసీపీ ఫేక్ ప్రచారాన్ని తిప్పికొడతామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రాజధాని, పోలవరం నిర్మాణం, నామినేటెడ్ పోస్టులు, నదుల అనుసంధానంపై చర్చించామని పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. నీరు, చెట్టు బిల్లులపై చంద్రబాబు ఆరా తీశారని చెప్పారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించిన టీడీపీ నాయకులు, ప్రజలకు పొలిట్ బ్యూరో తరపున ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ విధ్వంసక పాలన, ఫేక్ ప్రచారంపై సమర్థవంతంగా తిప్పి కొట్టాలని నిర్ణయం తీసుకున్నామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్టుదల ఈ రాష్ట్రానికి అవసరమని ప్రజలు ఎన్డీఏ కూటమిని గెలిపించారని మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు అన్నారు. పార్టీ నాయకులను, పార్టీని అనుసంధానం చేస్తామని వివరించారు. తొలి ఐదు సంతకాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రజలు, రైతులు, నిరుద్యోగులకు పార్డీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి అమరావతి, పోలవరం రెండు కళ్లు అని ఉద్ఘాటించారు. నదులను అను సంధానం చేస్తే ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వవచ్చని అన్నారు. కృష్ణా, గోదావరి జలాలను పోతిరెడ్డి పాడు ప్రాజెక్టులో ఎత్తి పోస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. పేదరికాన్ని నిర్మూలించేందుకే చంద్రబాబు పీ4 ఫార్ములా తెస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇస్తామని కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు.. జన్మభూమి-2 త్వరలో ప్రారంభం కాబోతోందన్నారు. జన్మభూమి-2లో ప్రజల భాగస్వామ్యం.. దాతల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసేలా ఉంటుంది. నామినేటెడ్ పోస్టుల్లో వడపోత జరుగుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఉంటుందన్నారు. కూటమిగా గెలుపొందాం.. నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలోనూ అందరి ఆమోదంతో కూర్పు చేయాల్సి ఉంటుంది. పొత్తుల వల్ల టిక్కెట్లు దక్కని వారికి.. సరైన పదవులు దక్కని సీనియర్లకు నామినేటెడ్ పదవుల భర్తీ జరగనుందన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించిన తొలి జాబితా విడుదల చేస్తాం. చంద్రబాబు నాయకత్వం.. పవన్ కల్యాణ్ పట్టుదల అవసరమని ప్రజలు భావించారు. ప్రజారంజక పాలన సాగిస్తూ.. పార్టీని ప్రభుత్వానికి అనుసంధానం చేసేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకుంటాం. తొలి ఐదు సంతకాలతో చంద్రబాబు ప్రజల్లో గొప్ప నమ్మకాన్ని కల్పించగలిగారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలకు చంద్రబాబు పలు కీలక విషయాలపై దిశానిర్దేశం చేశారు. నామినేటెడ్ పదవులపై చంద్రబాబు చర్చించారు. వీలైనంత త్వరగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పొలిట్ బ్యూరో సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను మీడియాకు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. 'దక్షిణ భారతదేశంలో జనాభా నిష్పత్తి రోజురోజుకూ తగ్గుతుంది. జనాభా నిష్పత్తి తగ్గడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం తగ్గుతాయి. తెలంగాణలో టీడీపీ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలి. పార్టీ సభ్యత్వ రుసుం రూ.100లతో ప్రారంభిస్తాం. సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షలు వచ్చే విధంగా పరిహారం ఇవ్వాలని నిర్ణయించారు. పేదరిక నిర్మూలనపై ప్రధానంగా చంద్రబాబు చర్చించారు.

## జపాన్‌ను వణికించిన భారీ భూకంపం

మొదటిపేజీ తరువాయి..

30 కి.మీ. లోతులో భూకంప కేంద్రం నమోదైందని తెలిపింది. దాంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. క్యుష, దగ్గర్లోని షికోకు ద్వీపాన్ని ఒక మీటరు ఎత్తుతో అలలు తాక్కొచ్చని ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే భూకంపకేంద్రం సమీపంలోని విమానాశ్రయం అద్దాలు దెబ్బతిన్నాయని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఏడాది మొదటి రోజే జపాన్‌లో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. దానిలో 200 మందిపైగా ప్రాణాలు కోల్పోయారు.

## అవయవదాతలకు గౌరవప్రద వీడ్కోలు

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా కూటమి ప్రభుత్వం గురువారం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. అవయవదానానికి సంబంధించిన సమాచా కార్యక్రమంలో నమోదైన ఆస్పత్రుల నుంచి సమాచారం ఇవ్వాలని సూచించింది. ముందుగా ఏపీ స్టేట్ ఆర్గాన్ టిష్యూస్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆర్గనైజేషన్‌కు ఆలస్యం లేకుండా సమాచారం ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. జీవన్మృతుడికి సంబంధించిన భౌతిక కాయానికి తగిన గౌరవం ఇస్తూ, ప్రభుత్వం తరుపున అంత్యక్రియలకు రూ. 10 వేల ఆర్థిక సాయంతో పాటు జిల్లా కలెక్టర్ తరపున ప్రభుత్వ ప్రతినిధిగా ఒకరు హాజరు కావాలని సూచించింది.అవయవదానంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది. బ్రెయిన్ డెడ్ కేసుల అవయవాల సేకరణపై తాజా మార్గదర్శకాలను పాటించాలని అధికార యంత్రాంగానికి ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. అవయవదానానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఆస్పత్రిలోని డీన్, మెడికల్ సూపరింటెండెంట్ లేదా జీవన్ దాన్ కార్యక్రమంలో నమోదైన ఆస్పత్రుల నుంచి సమాచారం ఇవ్వాలని స్పష్టం చేసింది. జిల్లా కలెక్టర్ లేదా సీనియర్ అధికారి అంతిమ సంస్కారంలో పాల్గొనాలని ప్రభుత్వం ఆదేశించింది. అవయవ దాతల కుటుంబాలకు రూ.10,000 పారితోషికం పూలు, శాలువా, ప్రశంసా పత్రాలకు అదనంగా మరో రూ.1000 ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. బ్రెయిన్ డెడ్‌తో మరణించి అవయవదానంతో పలువురికి జీవదాతలుగా నిలిచిన వారి పార్థివ దేహాలకు గౌరవప్రదమైన వీడ్కోలు తెలపాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వారి కుటుంబాలకు రూ.10,000 పారితోషికాన్ని అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను వివరిస్తూ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి .కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ తనదైన శైలిలో ముందుకు..

మొదటిపేజీ తరువాయి..

అంచలంచెలుగా ఎదిగారు. వరుసగా మూడుసార్లు శ్రీకాకుళం నుంచి ఎంపీగా ఎన్నికై హ్యాట్రిక్ కొట్టారు. ఎంపీగా ఉంటూ ఏపీలో అనేక సమస్యలపై పార్లమెంట్‌లో గళమెత్తారు. ఇప్పుడు కేంద్రమంత్రిగా తనదైన శైలిలో ముందుకు దూసుకెళ్తున్నారు. ఏదైనా అంశంపై రామ్మోహన్ మాట్లాడితే శభాష్ అని..



వారెవ్వా సిక్కోలు సింగం అనకుండా ఉండలేరు. తాజాగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అభినందనలు పొందారు రామ్మోహన్. పౌర విమానయాన శాఖకు సంబంధించిన ప్రశ్నలకు.. సభ్యులకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సవివరంగా సమాధానాలు ఇచ్చారు. దీంతో రామ్మోహన్ నాయుడిని స్పీకర్ ఓం బిర్లా అభినందించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సవివరంగా సమాధానం ఇస్తున్నారని స్పీకర్ కితాబిచ్చారు. పౌర విమానయాన శాఖపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు రామ్మోహన్ నాయుడు సమాధానం ఇచ్చారు. దేశంలో ఎంఆర్‌ఓల ఏర్పాటుకు సంబంధించి భాగస్వామ్య పక్షాలు, పరిశ్రమలు, విమానయాన సంస్థలతో ఎలాంటి చర్యలు తీసుకుంది, కొత్తగా ఈ రంగంలోకి వస్తున్న వారికి ఎలాంటి శిక్షణ ఇస్తుందని బీజేపీ సభ్యుడు దుష్యంత్ సింగ్ ప్రశ్నించారు. దీనిపై రామ్మోహన్ సమాధానమిస్తూ.. దేశంలో ఎంఆర్‌ఓల ఏర్పాటుకు తీసుకున్న చర్యలు, సిబ్బందికి శిక్షణ, మౌలిక సదుపాయాల కల్పనకు ఏవిధంగా కృషి చేస్తుందో వివరించారు. సభ్యులు అడిగిన ప్రశ్నకు మంచిగా సమాధానం చెపుతున్నారని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు స్పీకర్ ఓం బిర్లా కితాబిచ్చారు.

### రాష్ట్రంలో విత్తనాల కొరత
# లేకుండా చర్యలు

మొదటిపేజీ తరువాయి..

కొన్ని సూచనలు చేశారు.. లబ్ధిదారులను గుర్తించేందుకు మొబైల్ నెంబర్లు- బ్యాంకు ఖాతాలను అనుసంధానానికి ఆదేశించారు.. ఈ మేరకు జియో ట్యాగ్ చేయాలని సూచించారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలపై సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నూటికి నూరు శాతం ఈ-క్రాప్ నమోదు చేయాలని, జులైలో



భారీవర్షాలకు దెబ్బతిన్న పంటలకు రూ.36 కోట్లు ఇన్ పుట్ సబ్సీడీ అందివ్వాలని కోరారు. పొలాల్లో పురుగు మందులు పిచికారికి డ్రోన్లు వినియోగించేలా ప్రోత్సహించాలని, రాష్ట్రంలో డ్రోన్ టెస్టింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ పరికరాల తయారీకి మానుఫ్యాక్చరింగ్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కాగా ఈ సమీక్షలో వ్యవసాయ యాంత్రీకరణ, గ్రామ సచివాలయ ఉద్యోగులు మాత్ర సంస్థలకు అనుసంధానం చేయడం వంటి పలు కీలక అంశాలపై చర్చించారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడితో పాటు అధికారులు పాల్గొన్నారు.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.in

# సంపాదకీయం

## జిఎస్టీపై తలబిరుసు సమాధానం !

జిఎస్టీ ద్వారా జీవితాలు అతలాకుతలం అవుతున్నా..మోడీ ప్రభుత్వం కించిత్ కూడా పాశ్చాత్తాపం చెందడం లేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రస్తావించిన తరవాత పార్లమెంటులో పలువురు సభ్యులు దీనిని ప్రస్తావించారు. అయితే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన సమాధానం చూస్తే షాక్ కావాల్సిందే. ఆమె సమాధానం తలబిరుసుతో ఉన్నట్లుగా ఉంది. జీవిత, ఆరోగ్య బీమాపాలసీ ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలంటూ డిమాండ్లు ఊపందుకున్న వేళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించిన తీరు చూశాక..మోడీ ప్రభుత్వం ప్రజల సమస్యలను ప్రస్తావించడ మే తప్పన్న రీతిలో ఉన్నట్లుగా అర్థం చేసుకోవాలి. ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై చర్చించేది లేదన్న ట్లుగా మోడీ బృందం తీరు ఉంది. జిఎస్టీ అంశంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమెకు తొలుత లేఖ రాయగా.. తాజాగా ఇండియా కూటమి సభ్యులు లోక్‌సభ వేదికగా బీమాపై జీఎస్టీ తొలగించాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో లోక్‌సభలో ఆమె మాట్లాడారు. జీఎస్టీ విధానం అమల్లోకి రాకముందు కూడా బీమా ప్రీమియంలపై పన్ను వసూలు అయ్యేదని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. ఇదేమీ కొత్త విషయం కాదని, అన్ని రాష్ట్రాల్లో ఇది అమలైందని పేర్కొన్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చాకా అదే విధానం కొనసాగిందన్నారు. ఇలా వసూలైన జీఎస్టీలో 75 శాతం రాష్ట్రాలకే వెళుతోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆందోళన చేస్తున్న వారు ఎప్పుడైనా తమ రాష్ట్రాల్లో దీనిపై చర్చించారా అని ఎదురు ప్రశ్నించారు. ఒకరు లేవనెత్తిన అంశంపై ఏకంగా 200 మంది ఎంపీలు పార్లమెంట్ వేదికగా అదే పల్లవి అందుకున్నారని ఎద్దేవా చేశారు. అంటే గడ్కరీ లేవనెత్తిన అంశంపై అంటూ...ఎకసక్కెంగా మాట్లాడారు. అంతేగాకుండా లోక్‌సభలో నిర్మలా సీతారామన్ లాగా సమాధానం చెబితే...ప్రజలు మెచ్చరని గుర్తించాలి. పార్లమెంటులో బిజెపి, ఎన్‌డిఎ కూటమి సభ్యులు కూడా ఆమెకు మద్దతుగా చప్పట్లు కొట్టడం మరింత దారుణంగా చూడాలి. నిజంగా ఈ అంశంపై విపక్షాలు గట్టిగా నిలబడి కొట్లాడాల్సిందే. జిఎస్టీ వల్ల జరుగుతున్న నష్టాలను, అనర్థాలను చర్చించాల్సిందే. కానీ విపక్షాలు కూడా పెద్దగా పట్టించుకోలేదు. మొత్తంగా మోడీ తాను తెచ్చిన జిఎస్టీకి మూడే కొమ్ములు అన్న చందంగా తలబిరుసుగా,నిరంకుశంగా ముందుకు సాగుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తే ..అది ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి లోక్‌సభలో కొట్లాడుతున్నాయన్న భావనలో మోడీ బృందం ఉంది. ఈ అంశం అధికార బిజెపికి, ఇండియా కూటమికి మధ్య ఉన్న సమస్య కాదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించటనట్లుగా లేదు. ఇది కోట్లాదిమంది భారతీయులు ఎదుర్కొంటున్న సమస్య. గత పదేళ్లుగా మోడీ ఏ అంశంపైనా చర్చించడం లేదు. పక్కనున్న బంగ్లాలో రిజర్వేషన్ల చిచ్చు.. ఆ దేశ ప్రధానిని పారిపోయేలా చేసింది. ఇలాంటి సమయంలో కూడా ఇక్కడ సమస్యల ను ప్రస్తావిస్తే చర్చ చేయకుండా పొగరుగా సమాధానం ఇవ్వడం సరికాదు. నిజంగా జిఎస్టీ కావచ్చు.. మరేదైనా సమస్య కావచ్చు...మోడీ ఈ మధ్య మాట్లాడడం లేదు. దేశంలో ఎంతగా ఆందోళన వ్యక్తం అవుతున్నా పట్టించుకోవడం లేదు. మోడీ అధికారంలోకి రాకముందు మన్మోహన్ సింగ్‌ను మౌనముని అంటూ పలు సందర్భాల్లో విమర్శించారు. ఇప్పుడు అదే మోడీ మౌనిగా మారారు. తాను చేయదల్చు కున్నది చేస్తున్నారు. చెప్పదల్చుకున్నదే మాట్లాడుతున్నారు. పార్లమెంట్ జరుగుతున్నా హాజరు కావడం లేదు. ప్రజల సమస్యలు ప్రస్తావనకు వచ్చినా పట్టించుకోవడం లేదు. మన్మోహన్‌ను నిందించిన మోడీ తాను చేస్తున్నదేమిటో గుర్తించడం లేదు. వైఫల్యాలను బీజేపీ అంగీకరించ వలసిన సమయం ఇక ఆసన్నమైంది. పార్లమెంటులో మాట్లాడరాదనే మౌనవ్రతాన్ని ప్రధాని మోదీ చేపట్టారని గతంలో అనేకమార్లు విపక్షాలు విమర్శించాయి. నితిన్ గడ్కరీ బిజెపిలోనూ, మంత్రివర్గంలోనూ ఎంతో సీనియర్ నేత. బిజెపి అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. అలాంటి కేంద్రమంత్రి ప్రస్తావించిన జిఎస్టీ అంశాన్ని చర్చించాల్సిన అసవరం ఉంది. విపక్షాలు కూడా గాలివాటంగా జిఎస్టీ ఎత్తేయాలని కోరడం లేదు. బీమాపైనా, చేనేతలపైనా జిఎస్టీ ఎత్తేయాలని కోరుతున్నారు. తాజాగా చేనేతపై జిఎస్టీ ఎత్తేసేందుకు కేంద్రంతో మాట్లాడుతానని ఎపి సిఎం చంద్రబాబు కూడా హామీ ఇచ్చారు. అంటే పన్నులు కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించే ఆయన ఈ మాట అన్నారని భావించాలి. నిజానికి పార్లమెంటులో చర్చలో పాల్గొని ప్రస్తావించే ప్రతి ఒక్కరి ప్రసంగంలోని విషయాలను సానుకూలంగా తీసుకోవాలి. వాటికి సానుకూల వైఖరితోనే సమాధానం చెప్పాలి. ప్రజలకు భరోసా కల్పించాలి.కానీ మోడీకి అలాంటి ఉద్దేశ్యం లేదని మరోమారు స్పష్టమయ్యింది. ప్రజలు నేరుగా పార్లమెంటుకు వచ్చి ప్రశ్నలు అడగరు. ఎవరో ఒక ఎంపి ద్వారా ప్రశ్నలు అడుగుతారు. పత్రికల ద్వారా సమాచారం చేరవేస్తారు. గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు వివిధ వేదికల ద్వారా చర్చకు పెడతారు. కానీ నిర్మలా సీతారామన్ దీనిపై ఆలోచిద్దామని చెప్పకుండా పెడసరంగా..ఇది ఇలాగే ఉంటుందని సమాధానం చెప్పడం దారుణం కాక మరోటి కాదు. నిజానికి ప్రజలు ఇలాంటి సమాధానం కోరుకోవడం లేదు. జిఎస్టీ వడ్డింపులు తగ్గించబోమని చెప్పడానికి కారణాలు ఏమిటో చెప్పాలి. ఎందుకు తగ్గించరో చెప్పాలని కోరుకుంటున్నారు. ఇలాంటి సమాధానాల ద్వారా దేశానికి ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం తెలిపోయిన తరవాత జనానికి మరోమారు మోడీపై విశ్వాసం పోవడం ఖాయం. అడ్డూ అదుపు లేకుండా సాగుతున్న జిఎస్టీ వడ్డింపులపై కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఎవరైనా ఆశిస్తారు. కానీ ఎలాంటి జవాబుదారీ వహించక పోవడం దారుణం కాక మరోటి కాదు. ప్రజలను పట్టిపీడిస్తున్న పన్నులు వ్యవస్థను సంస్కరించాల్సిందే. తుమ్మినా దగ్గినా జిఎస్టీ అంటే ప్రజలు బతికేదెలా అని ఆలోచించాలి. దీనిపై ఎసి గదుల్లో కొందరు చర్చించకుండా గ్రామాలకు వచ్చి చర్చించాలి. పలు వేదికల ద్వారా చర్చ చేయాలి. అప్పుడే అసలు సంగతులు బయటకు వస్తాయి.

## విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలలో బత్తిన గంగయ్య యాదవ్ మద్దతుదారులు గెలుపు

అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)

రైల్వే కోడూరు మండలంలోని ప్రభుత్వ హైస్కూల్ నందు గురువారం జరిగిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలలో పి వెంకటసుబ్బయ్య, చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా తిమ్మిరి మమత లు గెలుపొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ కవితా భారతి తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన వీరికి పాఠశాల అధ్యాపక బృందం , గ్రామస్తులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెంగల్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గంగయ్య యాదవ్, ఉదయ్, దామోదర్, గోపి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయ ఉద్యోగుల సమాఖ్యరాష్ట్ర ఉపాధ్యక్షులుగా నీలం రామ్ చరణ్.

దువ్వూరు, సూర్య వాస్తవం :

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య (339/2023) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నీలం రామ్ చరణ్ నియమితులయ్యారు. దువ్వూరు మండలం లో దువ్వూరు 2 సచివాలయం లో అగ్రికల్చర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నీలం రామ్ చరణ్ ని విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తోటకూర కోటేశ్వరావు,ప్రధాన కార్యదర్శి పుట్టి రత్నం చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. గురువారం నీలం రామ్ చరణ్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కరించేందుకు మరియు సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంఘం అధ్యక్షులు నా మీద ఉంచి ఉపాధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. తన పదవికి తప్పక న్యాయం చేస్తానని సచివాలయ ఉద్యోగులకు అందుబాటులో ఉంటానని రామ్ చరణ్ తెలిపారు.



# ఏనుగుల దాడి నుంచి కాపాడండి

మొదటిపేజీ తరువాయి..

తరిమేందుకు కుంకీ ఏనుగులు అవసరమని బి. ఖంద్రేకు తెలిపారు. ఈ కుంకీ ఏనుగులు కర్ణాటక అటవీ శాఖ పరిధిలో ఉన్నాయని, కొన్ని కుంకీ ఏనుగులు ఏపీకి ఇవ్వాలని పవన్ కల్యాణ్ కోరారు. దీనిపై కర్ణాటక అటవీ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లా పరిధితో పాటు ఇటు పార్వతీపురం ప్రాంతంలో ఏనుగుల సమస్య ఇబ్బందికరంగా మారింది. అవి ఊళ్ళ మీదకు వచ్చి రైతులు కష్టపడి పండించుకున్న పంటలను నాశనం చేస్తున్నాయి. ఫలితంగా ఎంతో మంది నష్టపోతుండగా.. కొంత ప్రాణహాని కూడా ఉంటోంది. ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరమడం కోసం కుంకీ ఏనుగులు అవసరం అని భావిస్తున్నారు. ఆ కుంకీ ఏనుగులు కర్ణాటక వద్ద ఉండగా.. 6 కుంకీ ఏనుగులు మన రాష్ట్రానికి ఇచ్చేలా కర్ణాటక అటవీ శాఖను పవన్ కల్యాణ్ కోరారు. ఈ విషయంపై ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖంద్రేతో చర్చించారు. ఇంకా ఎర్రచందనం అక్రమ రవాణా విషయంలో కూడా ఇరువురు చర్చలు జరిపినట్లు తెలిసింది. స్మగ్లింగ్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఖంద్రేతో పవన్ చర్చలు జరిపారు. పొరుగు రాష్ట్రాల సహకారంతో ఎర్ర చందనం దోపిడీని అరికట్టవచ్చని పవన్ తెలిపారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ కట్టడి కోసం కలిసి పని చేయాలని కోరారు. ఇదే సందర్భంలో పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో సినిమాల్లో హీరోలు అడవులను కాపాడేలా వ్యవహరించి హీరోయిజం చూపేవారని కానీ, ఇప్పుడు పరిస్థితి మారిందని అన్నారు. ఇప్పుడు అడవుల్లో చెట్లను నరికి స్మగ్లింగ్ చేయడం హీరోయిజం అయిందని వ్యాఖ్యానించారు. తాను సినీ రంగానికి చెందిన వాడినే అయినప్పటికీ పరిస్థితులు ఎలా మారిపోయాయో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ 40 ఏళ్లలో ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చాం అంటూ పవన్ ప్రశ్నించారు. గురువారం కర్ణాటక పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ అయింది. గురువారం పవన్ బెంగళూరులో కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖంద్రేతో భేటీ అయ్యారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలను అల్లు అర్జున్ పుష్ప సినిమాను ఉద్దేశించే చేశారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. పుష్ప సినిమా పూర్తిగా ఎర్రచందనం స్మగ్లింగ్ చుట్టే తిరుగుతుంది. అందులో హీరో అయిన అల్లు అర్జున స్మగ్లింగ్ చేస్తూ హీరోయిజం ప్రదర్శిస్తుంటాడు దీంతో అల్లు అర్జున్ ను టార్గెట్ చేసి పవన్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తున్నారు. పైగా అల్లు అర్జున్ కు మెగా కుటుంబంతో బేధాభిప్రాయాలు ఉన్నట్లుగా ప్రచారం ఉంది. గత ఎన్నికల సమయంలో అల్లు అర్జున పవన్ కల్యాణ్ కోసం పిఠాపురానికి ప్రచారానికి రాకుండా.. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి కోసం ప్రచారానికి నంద్యాల వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ పరిణామం కూడా అప్పట్లో సంచలనం అయింది. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా పవన్ కల్యాణ్ అల్లు అర్జున్ ను ఉద్దేశించే పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారని అంతా అనుకుంటున్నారు. అయితే పవన్ వ్యాఖ్యలు సంచలనంగా మారడంతో ఢిల్లీలో ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. పవన్ ఎవరినీ ఉద్దేశించి వ్యాఖ్యలు చేయరని అన్నారు. పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా ఎవరిని విమర్శించరు. పర్యావరణాన్ని కాపాడాలి, మొక్కలు పెంచాలనే ప్రత్యేక కార్యాచరణతోనే అటవీ పర్యావరణ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారఅని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పవన్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మెగా కుటుంబానికి చెందిన ఓ నటుడి గురించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# పార్లమెంటులో.. 'వక్ఫ్' ప్రకంపనలు..!!

మొదటిపేజీ తరువాయి..

**వక్ఫ్ సవరణపై నిప్పులు చెరిగిన ఎంపీ ఓవైసీ :-**

మజ్లిస్ అధినేత హైద్రాబాద్ ఎంపీ అసదొద్దీన్ ఒవైసీ వక్ఫ్ సరవరణ బిల్లుపై నిప్పులు చెరిగారు. ఇది రాజ్యాంగ విర్ధుమైన దని, భారత రాజ్యాంగంలోని 14,15,25 ఆర్టికల్స్‌కు పూర్తి విరుద్ధమైనదని ఎండగట్టారు. ఎన్డీఏ సర్కారు ముస్లిం సామాజిక వర్గం వ్యవ్యహారాలపై ఏకపక్ష దాడులు చేస్తుందని, రాజ్యాంగ విలువలను కాలరాసే.. ఈ బిల్లును సవరణలు చేసే అర్హత ఈ సభకు లేదని స్పష్టం చేశారు. ఎన్డీఏ సర్కారు పూర్తిగా ముస్లిం వ్యతిరేకి అని.. ఒక్క మాటలో చెప్పాలంటే ముస్లింలను బహిరంగ శత్రువులుగా చూస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగ విలువలకు తిలోదకాలిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును తాను, తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని.,ఈ బిలును ఎట్టి పరిస్థితుల్లో సమర్థించేది లేదని ప్రకటించారు. బిల్లుపై ఒవైసీ అభిప్రాయాలను..నిలువరించేందుకు, లోక్ సభ స్పీకర్ పలుమార్లు ప్రయ త్నించినప్పటికి..తనకు మరింత సమయం కోరుతూ ఒవైసీ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

**పార్లమెంటులో వైఎస్ఆర్ సీపీ ఝులక్:-**

వైఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తూ ఎన్డీఏ సర్కారుకు ఓ ఝులక్ ఇచ్చింది. ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి ఈ బిల్లు ముస్లిం సామాజిక వర్గ ప్రయోజనాలకు విఘాతం కల్గిస్తుందని విస్పష్టంగా ప్రకటించారు. ఈ విషయమై మజ్లిస్ ఎంపీ ఒవైసీ అభిప్రాయంతో తాము ఏకీభవిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్డీఏ సర్కారు సవరణ బిల్లును ఉపసంహరించే కోవాలని మిథున్ రెడ్డి కోరారు. ఎన్డీఏ, ఇండియా కూటమిలతో నిమిత్తం లేకుండా ఇప్పటి వరకూ తటస్థంగా కొనసాగుతూ వస్తున్న బిజూజనతాదళ్ పార్టీ వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించింది. వక్ఫ్ సవరణ బిల్లు విషయమై ఎన్డీఏ సర్కారు గత పార్లమెంటు చివరాఖరులోనే ప్రైవేటు బిల్లుకు అనుమతించింది. ఇటీవల కేంద్ర క్యాబినేట్ ఈ మైనార్టీ సవరణ బిల్లును సమర్థిస్తూ నిర్ణయం గైకొంది.

**జాతీయ మీడియాతో ఎన్డీఏ ప్రచార లబ్ధి:**

ఇప్పటి మార్లమెంటు సెషన్స్‌లోనే సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు జాతీయ మీడియాకు ఉప్పందించి విస్తృత ప్రచార లబ్ధిని పొందింది. మీడియా లీక్‌తో తేరుకున్న ముస్లిం జనసముదాయం దేశ వ్యాప్తంగా తీవ్రమైన భయాందోళనకు గురైంది. ఎన్డీఏ సర్కారు పన్నాగాన్ని నిలువరించే క్రమంలో ముస్లిం పర్సనల్ లా బోర్డు సహా, జాతీయ స్థాయి ముస్లిం జమాతులు, సంఘాలు తమదైన కార్యచరణకు సమాయత్త మయ్యాయి. పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలని బిజేపీ మినహా ఎన్డీఏ కూటమిలోని సెక్యులర్ పార్టీలను, ఇండియా కూటమి సంతటిని అభ్యర్థించాయి. కాంగ్రెస్ సహా ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ముందుగానే ప్రకటించాయి. పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశాన్ని వ్యతిరేకిస్తామని ఆపై ఆమోదం పొందకుండా నిలువరిస్తామని ప్రకటించాయి.

**విపక్షం షాకుతో ఎన్డీఏ యూటర్న్:-**

విపక్ష నేత రాహుల్ గాంధీ తొలినాళ్ల నుంచి ఈ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంటులో ఘాటుగా స్పందిస్తుందని ప్రకటిం చారు. మజ్లిస్ నేత ఓవైసీ బిల్లుపై చర్చలో తీవ్రమైన వ్యతిరేకత కనబర్చారు. 11 మంది ఎంపీలతో రాజ్యసభ ( ఎగువ సభలో) నాలుగవ అతి పెద్ద పార్టీగా ఉన్న వైసీపీ పార్టీ కూడా బిల్లును వ్యతిరేకిస్తూ ఎన్డీఏ సర్కారుకు కోలుకోలేని షాకిచ్చింది. దాంతో ఆత్మరక్షణలో పడ్డ ఎన్డీఏ సర్కారుకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోక తప్పలేదు. విపక్షాలు గట్టిగా ప్రతిఘటించడంతో వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యసభలో గట్టెక్కే అంశమై అనుమానాలు కమ్ముకున్నాయి. పార్లమెంటు అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఎన్డీఏ సర్కారు యూటర్న్ తీసుకోక తప్పలేదు. ఈ బిల్లు విషయమై లోక్‌సభలో స్వపక్ష, విపక్ష సభ్యుల వాదోపవాదాల తారస్థాయికి చేరడంతో పార్లమెంటు స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా వక్ఫ్ సవరణ బిల్లును పున: పరిశీలన నిమిత్తం పార్లమెంటరీ జాయింట్ యాక్షన్ కమిటీకి పంపనున్నట్లు ప్రకటించారు.

**చర్చనీయాంశంగా సవరణల బిల్లు:-**

పార్లమెంటులో ప్రకంపనలు సృష్టించిన వక్ఫ్ సవరణల బిల్లు దేశ వ్యాప్తంగా ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశం అయింది. జాతీయ మీడియాతో పాటు వివిధ రాష్ట్రాల ప్రాంతీయ మీడియాల్లో చర్చలు హెూరెత్తాయి. ముస్లిం పర్సనల్ లాబోర్డు సహా ముస్లిం జమాతులు, సంఘాలు,వివిధ మత సంస్థలు.. వక్ఫ్ సవరణల బిల్లును వ్యతిరేకించే నిమిత్తం తమదైన కార్య చరణలో నిమగ్నమయ్యాయి. ఈ బిల్లుపై దేశ వ్యాపంగా ముస్లిం జనసముదాయంలోనూ పలు రకాల



భయాందోళనలు, అనుమానాలు వ్యక్త మయ్యాయి. వివిధ రాష్ట్రాల్లో ముస్లిం సంఘాలు,వివిధ జమాతుల ప్రతనిధి బృందాలు, ఆయా పార్టీల అధిష్ఠానాలకు.. మైనార్టీ వర్గాలకు అండగా నిలువమని అభ్యర్థిస్తూ వినతి పత్రాలు ఇచ్చాయి. మైనార్టీ ప్రయోజనాలకు వ్యతిరేక మైన సవరణ బిల్లును కూటమి భాగస్వాములుగా నిలువరించమని విన్నవించాయి.

**మరో మారు నీరుగారిన మైనార్టీల ఆశలు:-**

ఎన్డీఏ సర్కారు,1,2..హయాంలో..తల్లాక్ బిల్లు, ఎన్నార్సీ, సీఏఏ వంటి పలు వివాదాస్పద అంశాలను తెరపైకి తెచ్చి ముస్లింల మనోభావాలను చిలికి రాజకీయ సోపానాలకు చేరుకున్న ఎన్డీఏ సర్కారు.. ప్రస్తుతం అత్తెసరు మెజార్టీతో కొనసాగుతున్న స్థితిలో.. ఎంతో కొంత ఉదారంగా ఉండవచ్చనే ఆశలు మైనార్టీ జనసముదాయంలో ఇటీవల నెలకొన్నాయి. ప్రాంతీయంగా రాష్ట్రాల్లో మైనార్టీల మద్దతుతో తమ హవా కొనసాగిస్తున్న ఎన్డీఏ కూటమి సెక్యులర్ పార్టీలు.. ఎంతో కొంత మైనార్టీ వ్యతిరేకతను అడ్డుకట్ట వేయవచ్చని ఆ జనసముదాయం ఆశించింది. గత రెండు పర్యాయాల మాదిరిగా ఈ మారు ముస్లిం అంశాలు సజావుగా ఉండవచ్చనే నమ్మకం పెంపొందించుకుంది. ప్రాంతీయ సెక్యులర్ పార్టీలు ఆయా రాష్ట్రాల్లో తమను నమ్ముకున్న మైనార్టీ వర్గాలకు ఆదే విశ్వాసాన్ని కల్గించాయి.

**మరో మారు అప్రమత్తం చేసిన వక్ఫ్ బిల్లు:-**

ప్రస్తుతం సెలక్ట్ కమిటీ పున: పరిశీలనకు చేరిన వక్ఫ్ సవరణల బిల్లు మైనార్టీ జన సముదాయాన్ని మరో మారు అప్రమత్తం చేసింది. మైనార్టీల పట్ల ఎన్డీఏ సర్కారు వైఖరిని తేటతెల్ల చేయడమే కాక, తాము నమ్ముకున్న ప్రాంతీయ స్థాయి సెక్యులర్ పార్టీల నిజ స్వరూపాన్ని ఏకరువు పర్చింది. మైనార్టీ ప్రయోజనాల అంశమై ఇరు కూటముల్లో ఏ కూటమి వైఖరి ఏమిటో తేటతెల్లమైంది. ఓ విధంగా ఎన్డీఏ సర్కారు పార్లమెంటులో వక్ఫ్ బిల్లు సాకుతో తన బలాబలాలను పరీక్షించుకుంది. వక్ఫ్ సవరణల బిల్లుతో తన కూటమి భాగస్వామ్య పార్టీలకూ శీల పరీక్ష పెట్టింది. తమతో జత కట్టిన ప్రాంతీయ పార్టీలన్ని ప్రభుత్వ వైఖరికి మద్దతుగా నిలవడంతో ప్రస్తుతం ఊరట చెంది ఉపశమనం పొందింది.

**కూటమి పార్టీలకు శీల పరీక్షగా వక్ఫ్ బిల్లు :-**

ఎన్డీఏలో కొనసాగింపు విషయమై జేడీయూ వంటి పార్టీలతో భవిష్యత్తులో రానున్న చిక్కులనూ కొంచెం ముందుగానే పసిగట్టి నిగ్గుతేల్చుకుంది. వక్ఫ్ సవరణల బిల్లు చట్ట రూపం దాల్చే విషయమై కొంత సమయం చిక్కడంతో దేశంలోని మైనార్టీ జనసముదాయం ప్రస్తుత పరిస్థితుల్లో కొంత ఊపిరి పీల్చుకుంది. తమ ప్రయోజనాన్ని వాస్తవంగా కాంక్షించే అస్మదీయులను, తస్మదీయులను.. వాస్తవ రూపంలో దేశ వాప్త మైనార్టీ వర్గం గుర్తించ గలిగింది.ఇప్పటికైనా ముస్లిం సామాజిక వర్గ సంస్థలు,సంఘాలు..జమాతులు తమ తాలూకు రాజ్యాంగ బద్ధ ప్రయోజనాలు,హక్కులకు భంగం కలగకుండా, విచక్షణ..వివేకం..విజ్ఞతలు.. కలగలిసిన కార్యచరణకు ఇకనైనా సమాయత్త మయితే మరీ మంచింది. నిశిత పరిశీలనకు వెళ్లిన ప్రస్తుత వక్ఫ్ సవరణల బిల్లు పూర్వపరాల అవలోకనం కూడా అదే.. మైనార్టీ వర్గాల ముందున్న తక్షణ కర్తవ్యం, కార్యచరణ కూడా అదే...

## జన్మభూమి-2 ప్రారంభించేందుకు సన్నాహాలు

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టులన్ని నిండుకుండలా ఉన్నాయన్నారు. ప్రాజెక్టులు నిండటంతో జగన్ గుండె నీరుకారుతోందని విమర్శించారు. నామినేటెడ్ పోస్టులు అతి త్వరలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇసుకలో అక్రమాలు సహించబోనని అధినేత చంద్రబాబు మరోసారి హెచ్చరించారన్నారు. జనాభా నియంత్రణ వలన డీలిమిటేషన్‌లో దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందన్నారు. ఒక యూపీలో 140 పార్లమెంటు స్థానాలు వస్తే దక్షిణ భారతదేశం 160 మాత్రమే ఉంటాయన్నారు. జనాభా తగ్గడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా తగ్గిపోతాయని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు అధ్యక్షతన గురువారం టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలకు చంద్రబాబు పలు కీలక విషయాలపై దిశానిర్దేశర చేశారు. అలాగే ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దక్షిణ భారతదేశంలో జనాభా నిష్పత్తి రోజురోజుకు తగ్గుతుందని.. జనాభా నిష్పత్తి తగ్గడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం తగ్గుతాయని సమావేశంలో మాట్లాడారు. తెలంగాణాలో టిడిపి పార్టీని బలోపేతంపై దృష్టి సారించాలని నిర్ణయించారు. టీడీపీ పార్టీ సభ్యత్వం రుసుము రూ.100 తో ప్రారంభిస్తామని.. సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షలు వచ్చే విధంగా పరిహారం ఉండాలని నిర్ణయించారు. అలాగే పేదరిక నిర్మూలనపై ప్రధానంగా చర్చ జరిగింది. త్వరలో పేదరిక నిర్మూలనపై విధివిధానాలు రూపొందిస్తామని సమావేశంలో నిర్ణయించారు. విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలని నిర్ణయించారు. ఎస్సీ వర్గీకరణకు జిల్లాను యూనిట్‌గా తీసుకుంటామని సమావేశంలో చర్చించారు. సరిగా దృష్టి పెడితే వైసీపీ గెలిచిన సీట్లలో మరో నాలుగు నుంచి ఐదు సీట్లు టీడీపీ గెలిచేదని టీడీపీ బ్యూరోలో నేతలు చర్చించారు.

# వక్ఫ్ సవరణ బిల్లును అడ్డుకోండి



మొదటిపేజీ తరువాయి..

బృందం జమాతే ఇస్లామి కార్యదర్శి అబ్దుల్ రఫీఖ్ కార్యనిర్వాహక కార్య దర్శి ఇనామూర్ రెహమాన్ రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ హసీబుర్రహ్మాన్ తదితరులు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ ను అలాగే అమలాపురం పార్ల మెంట్ సభ్యులు హరీష్ మాధూర్ గారిని డిల్లీ లో కలిసి కొత్తగా ప్రవేశపెట్టే బిల్లులో ముస్లిం సమాజానికి ఉన్న నష్టాన్ని వక్ఫ్ బోర్డ్ ఆస్తులకు జరగబోయే నష్టాన్ని కులంకషంగా వివరించడం జరిగింది.ఇద్దరు పార్లమెంట్ సభ్యులు జమాతే ఇస్లామి బృందం చెప్పిన విషయాలను కూలంకషంగా విని ఈ విషయాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి అలాగే నారా లోకేష్ గారి దృష్టికి తీసుకొని వెళ్లి దీనిపై తగిన విధంగా స్పంది స్తామని ,ముస్లిం సమాజానికి ఏ విధమైనటువంటి నష్టం జరిగే చర్యలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రోత్సహించరని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బిల్లుపై అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్ గారు పార్లమెంట్లో మాట్లాడుతూ ఈ బిల్లును జాయింట్ పార్లమెంట్ కమిటీకు పంపవలసిందిగా కోరడమైనది. స్పీకర్ గారు వక్ఫ్ సవరణ బిల్లును జాయింట్ పార్లమెంట్ కమిటీ కు పంపుతూ నిర్ణయం తీసుకోవడం జరిగినది.

## పాఠశాల యాజమాన్య కమిటీలు పాటశాల అభివృద్ధికి ప్రయోజనం:విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి

వీరబల్లి: సూర్య వాస్తవం ఆగస్టు 8

పాఠశాల యాజమాన్య కమిటీలు పాఠశాల అభివృద్ధికి ప్రయోజనమని విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి



పేర్కొన్నారు. గురువారం జరిగిన వీరబల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ,కేజిబివి పాఠశాల యాజమాన్య కమిటీల చైర్మన్, వైస్ చైర్మన్లు రాయ వెంకటరమణ, జగిలి ప్రసన్న, లక్ష్మీ, వెంకట్రామలను విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీలు పాఠశాల అభివృద్ధికి ఎంతో అభివృద్ధికి ఉపయోగకరంగానే ఉంటాయన్నారు.మండల వ్యాప్తంగా డ్రాప్‌ఔట్లు లేకుండ చేయడానికి చైర్మన్లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయ వెంకటేష్,రామ్మోహన్ నాయుడు,తుమ్మల రమేష్, దొరబాబు, నాగ సుబ్బయ్య, వినయ్ కుమార్ ,భాస్కర్, జయ చంద్రారెడ్డి,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటండి

చెన్నూరు ,ఆగస్టు 8, (సూర్య వాస్తవం) ప్రస్తుత వాతావరణంలో పెరుగుతున్నటువంటి కాలుష్యాన్ని నిర్మూలించేందుకు మరియు పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండేందుకు




ప్రతి ఒక్కరుమొక్కలు నాటడం తమ వంతు బాధ్యతగా తీసుకోవాలని మదర్ తెరిసా ఫౌండర్ విజయ్ కుమార్ అన్నారుజిబి వివిఎస్ ది రిజర్వేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో చెన్నూరు పెన్నా నది సమీపంలోని ఆంజనేయ పురం గ్రామంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రాంతంలోనే కాకుండా పట్టణ పరిసరాల్లో విద్యాసంస్థల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో భాగంగా జిఏపీవీఎస్ ది రిజర్వేషన్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అయిన అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ విధంగా పర్యావరణ దెబ్బతినకుండా ఉండేందుకు గాలిలో ఆక్సిజన్ శాతం తక్కువ అయితే రాబోయే రోజుల్లో మానవ మనగడకు ఇబ్బందులు ఎదురవుతాయని మరియు వాతావరణ సమస్యలతో దెబ్బ తినడం వలన సకాలంలో వర్షం పడడం లేదని ఇలాంటి విపత్తుల నుంచి బయట పడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంకై నడుము బిగించాలన్నారు .ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విక్రమ్ శరణ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదానికి గురైన ఏ.ఎస్.ఐ ,కానిస్టేబుల్ ....

కోడుమూరు ( సూర్య వాస్తవం, కర్నూలు జిల్లా):



ఎమ్మిగనూరు మండలం కందనాతి గ్రామం వద్ద గురువారం నాడు ఉదయం స్కూల్ విద్యా కమిటీ ఎన్నికల విధులకు వెళ్తున్న ఎమ్మిగనూరు రూరల్ ఏ .ఎస్. ఐ. బాలా నాయక్, కానిస్టేబుల్ సర్వేశ్వర్ రెడ్డి బైకును ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం వెంటనే కర్నూలు మెడికల్ కళాశాలకు తరలించారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ రామలక్ష్మి

పత్తికొండ టౌన్, (సూర్య వాస్తవం, కర్నూలు జిల్లా):
తుగ్గలి మండల పరిధిలోని రాతన గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆర్డీవో రామలక్ష్మి ఆకస్మిక తనిఖీ అనంతరం పాఠశాల



విద్యార్థులతో వారి యొక్క చదువుల గురించి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామలక్ష్మి మాట్లాడుతూ రాతన గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరుచుటకు తనవంతుగా కృషి చేస్తానని... ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. ఈ పాఠశాలలో చదువుతున్నటువంటి పేద విద్యార్థులు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేకంగా అన్ని సౌకర్యాలు సమకూర్చాలని చక్కటి హాస్టల్ సదుపాయాలతో విద్యనందించాలని ఉపాధ్యాయులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తైన విద్యా కమిటీ చైర్మన్‌ల ప్రక్రియ

పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం, కర్నూలు జిల్లా):
పత్తికొండ మండల పరిదిలోనే ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ల ప్రక్రియ దాదాపు పూర్తయినట్లే అని విద్యాధికారులు అన్నారు.పతికొండ



పట్టణంలో మరియు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో దాదాపు 46 పాఠశాలలు వుండగా దాదాపు 45 పాఠశాలలో కూడా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులే విద్యా కమిటీ చైర్మన్ లగా ఎన్నికైనట్లు విద్యాధికారులు తెలిపారు. కేవలం ఒక అట్టికెలగుండు గ్రామం మాత్రమే ఎనిక కాలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండడం చేత ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గ చూపి గ్రామాలలో కూడా తెలుగుదేశం పార్టీ నాయకులకే పటం కట్టారు గెలుపొందిన విద్యార్థులు గ్రామాలలో పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయాలని పాఠశాల హెడ్మాస్టర్లు,మండల విద్యాధికారులు తెలిపారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు,అల్లర్లు జరగకుండా పత్తికొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయన్న మరియు పోలీసు సిబ్బందితో విధులు నిర్వహించారు

## కొండాపురం స్కూల్ కమిటీ చైర్మన్గా సుజాత

పామిడి రూరల్ (సూర్య వాస్తవం అనంతపురం జిల్లా)
మండలం పరిధిలో కొండాపురం గ్రామంలో ఒకటో వార్డు రెండో వార్డుకు



సంబంధించి
గవర్నమెంట్ స్కూలు లో గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికల్లో స్కూల్ కమిటీ చైర్మన్ సుజాత వైస్ చైర్మన్ డి రవికుమార్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఈ సందర్భంగా పామిడి మండల పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి సన్మానం చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పద్మావతి, రెవెన్యూ అధికారి వీఆర్వో రమేష్ నాయక్, టిడిపి సీనియర్ నాయకులు.రంగస్వామి .శ్రీనివాసులు . టిడిపి మాజీ .కౌన్సిలర్ మారుతి ప్రసాద్ రామాంజనేయులు. బాలరాజు .రమేషు. రాజు లాలప్ప.సుధీర్ .సుధా. జగదీష్. రాజు .సునీల్, మస్తానయ్య.తదితరులు పాల్గొన్నారు

## కెనమాకులపల్లి విద్యా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

శాంతిపురం ఆగస్టు 8 సూర్య వాస్తవం
శాంతిపురం మండల పరిధిలోని కెనమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గురువారం జరిగిన విద్యా కమిటీ ఎన్నిక ఏకగ్రీవమయింది. ఎద్దులపల్లికి చెందిన కేఎం నారాయణప్పను అధ్యక్షుడిగా కమిటీ ఎన్నుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, టిడిపి నేతలు ఈడిగ రమేష్, కోదండ, నాగరాజు, శివశంకర్, శివకుమార్, జయరాం రెడ్డి, రాజారెడ్డి, మాజీ ఎంపిటిసి క్రిష్ణప్ప, వెంకటాచలం, చంద్రబాబు, మురళి, చరణ్, వెంకట్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ నాయుడు, మునిరెడ్డి, రత్నారెడ్డి, టి. రఘుపతి రెడ్డి, నాగరాజు నాయుడు, విజయ్ కుమార్, లావణ్య కుమారి, విజయలక్ష్మి, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

# ఆతిథ్య రంగం అభివృద్ధితో ఉపాధి అవకాశాలు

### ఒబెరాయ్ హోటల్ నిర్మాణ స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి, ఆతిథ్య రంగ అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని, తద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు



మెండుగా ఉంటాయని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. జూ పార్కు రోడ్డులో పర్యాటక కార్పొరేషన్ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయం సమీపంలోని దేవ్ లోక్ నందు ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని కేటాయించారు. ఈ మేరకు గురువారం ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, పర్యాటక శాఖ అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో తిరుమల ఏడు కొండల స్వామి , జ్ఞాన ప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం తదితర పుణ్య క్షేత్రాలు, తూపిలి పాలెం బీచ్, ఇరకం దీవులు, తలకోన తదితర అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నాయన్నారు. జిల్లా వైద్య హబ్ గా, ఉన్నత విద్యా సంస్థలు కలిగి విద్యా హబ్ గా, పారిశ్రామిక సెజ్ లు కలిగి పరిశ్రమల హబ్ గా, రైల్, రోడ్డు, విమానాశ్రయ సదుపాయాలు కలిగి ఆతిథ్య రంగ అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజూ ప్రపంచ నలు మూలల నుండి జిల్లాలో సుమారు 75 వేల నుండి లక్ష మంది దాకా పర్యాటకులు, విద్యార్థులు, ప్రజలు విచ్చేస్తుంటారని, ఈ నేపథ్యంలో ఒబెరాయ్ వంటి సెవెన్ స్టార్, హయత్ వంటి ప్రముఖ హోటల్ లు జిల్లాలో నెలకొల్పడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, అలాగే ప్రభుత్వానికి రెవెన్యూ కూడా సమకూరుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో సదరు అంశపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో జూ క్యూరేటర్ సెల్వం, ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపెంద్ర నాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి

### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : కమిషనర్ ఎన్.మౌర్య దిశానిర్దేశం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
ప్రజల పట్ల జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. నగర





పరిధిలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అమెనిటీ సెక్రటరీ లు, శానిటరీ సెక్రటరీ లు, టౌన్ ప్లానింగ్ సెక్రటరీ, హెల్త్ సెక్రటరీలతో పాటు ఆయా విభాగాల అధిపతులతో గురువారం కచ్చపి ఆడిటోరియంలో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాల సెక్రటరీ ల పరిధి, చేయాల్సిన పనుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మీకు కేటాయించిన విధులను బాధ్యతతో సక్రమంగా నిర్వహించాలన్నారు. అన్ని విభాగాల సెక్రటరీ లు కలసి మెలసి విధులు నిర్వహించాలని, ఇది తనది కాదు అంటూ నిర్లక్ష్యం వహించారాదని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి రోజూ ఇంటింటికీ వాహనాలు వెళ్లి చెత్త సేకరణ జరిగేలా శానిటరీ సెక్రీటరీలు పర్యవేక్షించాలన్నారు. వీధుల్లో, రోడ్ల పైన ఎక్కడా చెత్త వేయకుండా, పరిసరాలు శుభ్రంగా ఉండేలా కిందిస్థాయి సిబ్బంది సమన్వయం చేసుకుని పరిశుభ్రతగా ఉంచాలన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగపు అధికారులు, సిబ్బంది నగరంలో ఎక్కడా భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చూడాలని, అనధికారిక నిర్మాణాలు, ఫ్లెక్సీలు, హోర్డింగులు లేకుండా చూడాలన్నారు. భవన నిర్మాణాలకు అన్ని అనుమతులు నిర్దిష్ట సమయంలో అందజేయాలన్నారు. నగరంలో డ్రెయిన్లు, ప్రజలకు అవసరమైన రోడ్లు, గుంతలు లేకుండా చేయడం, నిర్దిష్ట సమయంలో ప్రతి ఒక్కరికీ నీరు అందేలా ఆమెనిటి సెక్రటరీ లు చూడాలన్నారు. హెల్త్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య క్షేమాలు తెలుసుకొని వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలన్నారు. మన హెల్త్ క్లినిక్స్ లో అన్ని వైద్య సదుపాయాలు అందేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా సెక్రటరీలకు ఇచ్చిన విధుల మేరకు కింది స్థాయి సిబ్బంది, ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చక్కబెట్టాలి అన్నారు. ఏదో వచ్చామా, వెళ్ళామా అని కాకుండా చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో రాజీ లేకుండా వ్యవహరించాలన్నారు. నగర శుభ్రత, ప్రజా సంక్షేమమే మన ధ్యేయమని, మనం ముందడుగు వేస్తే ప్రజలు కూడా మన వెంట నడుస్తారని ఆదిశగా అందరూ అధికారులు కృషి చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డి. ఈ.లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, నరేంద్ర, మహేష్, శ్రావణి, రాజు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్, యువ అన్వేష్ రెడ్డి, డి.సి.పి. శ్రీనివాసులు రెడ్డి, ఏసిపి బాల సుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి పాల్గొన్నారు.

# నిమజ్జనానికి ఏర్పాట్లు చేయండి

### వినాయక నిమజ్జన కమిటీ ఎమ్మెల్యేకి వినతి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
రానున్న వినాయకచవితికి వినాయక సాగర్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను కోరారు. ఈ మేరకు గురువారం వినాయక కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నగరంలో పండుగను, సామూహిక వినాయక మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.
కరకంబాడి మార్గంలోని లింగాలమ్మ చెరువుకు వినాయకసాగర్ గా నామకరణం చేసి దాన్ని పరిక్షించుకుంటున్నారు. వినాయక సాగర్ అభివృద్ధి పనులు సుదీర్ఘకాలంగా సాగుతున్నాయి, గణేశ ప్రతిమల నిమజ్జనం కొరకు దశాబ్దాల కాలం నుంచి అందుబాటులో ఉన్న ఏకైక నీటి తటాకం వినాయక సాగర్ అని తెలిపారు. రానున్న వినాయక చవితి నాటికి వినాయక సాగర్ అభివృద్ధి పనులు పూర్తి చేయించి నిమజ్జనానికి అందుబాటులోకి తీసుకురావడానికి తగు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే సాగర్ మధ్యలో నాకి గణపతిని నెలకొల్పాలని, తిరుపతి నగర్ వాసుల చిరకాల కోరిక అన్నారు. ఈ ఏడాది ఆగస్టులో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని నగరంలో సుమారు 800 పైగా మండపాలు ఏర్పాటు చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి సాగర్ లో నిమజ్జనం చేస్తారని తెలిపారు. కావున సామూహిక నిమజ్జనానికి అనుకూలంగా వినాయక సాగర్ వద్ద



భారీ విగ్రహాలు నిమజ్జనం చేయడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు ఆర్ సి మునికృష్ణ, వూకా విజయ్ కుమార్, ఎస్ వి ఎం వెంకటేష్, గుండాల గోపిరెడ్డి, మాంగాటి గోపాల్ రెడ్డి, మునికృష్ణయ్య, వరప్రసాద్, నవీన్, పార్థసారథి, శేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

## సంతృప్తి స్థాయిలోఎన్టీఆర్ వైద్య సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ప్రజలకు సంతృప్తికరమైన ఆరోగ్య సేవలు అందించాలి అని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్టీఆర్ వైద్య సేవ సంబంధించి 12 డిస్టిక్ డిసిప్లినరీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని ప్రభుత్వ, నెట్వర్క్ ఆసుపత్రిలోనూ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా సంతృప్తి స్థాయిలో సేవలు అందించాలని తెలిపారు. 12 వ డిస్టిక్ డిసిప్లినరీ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యం పొందడంలో 28 ఆసుపత్రుల పై 181 పిర్యాదులు104 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా రిజిస్టర్ చేశామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలో అర్హులుగా వచ్చిన ప్రతి వ్యాధి గ్రస్తుడు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్ని ఆసుపత్రుల యాజమాన్యానికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఇందులో ఎటువంటి పిర్యాదులు పునరావృత్తం కాకుండా తీసుకోవలసిన బాధ్యత ఆసుపత్రుల యాజమాన్యం ఎన్టీఆర్ వైద్య సేవ సిబ్బంది, ఎన్టీఆర్ వైద్య మిత్ర, టీం లీడర్, డిస్టిక్ మేనేజర్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆసుపత్రుల కు వెళ్లి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మరల 3 నెలలకు డిస్టిక్ డిసిప్లినరీ కమిటీ మీటింగ్ లో ఇటువంటి పిర్యాదులు వస్తే ఎన్టీఆర్ వైద్య సేవ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవడం లో ఎటువంటి జాప్యం చేయమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా మేనేజర్ కె.శివ కుమార్, టీం లీడర్స్, స్విమ్స్, రుయా ఆసుపత్రి, మెటర్నిటీ హాస్పిటల్, రష్ హాస్పిటల్, అమర హాస్పిటల్, నారాయణాద్రి హాస్పిటల్, రమాదేవి హాస్పిటల్, డిబిర్ అండ్ ఎస్కే హాస్పిటల్, సి ఆర్ రెడ్డి హాస్పిటల్, సంకల్ప హాస్పిటల్ యాజమాన్యలు పాల్గొన్నారు.






# రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

కుప్పం ఆగస్టు 8 సూర్య వాస్తవం
కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ సమీపంలో సుమారుగా 50-55



సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.అతను బ్లూ కలర్ నైట్ ప్యాంట్, క్రీమ్ కలర్ టీ షర్ట్ ధరించివున్నాడు. గుర్తు పట్టలేని విధంగా తల నుజ్జు నుజ్జు అయింది. ఇతని ఆచూకీ ఎవరికైనా తెలిసుంటే కుప్పం రైల్వే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## కుప్పంలో వింత శబ్దం.. భయాందోళనలో ప్రజలు

కుప్పం సూర్య వాస్తవం:
కుప్పం పట్టణంలో గురువారం 11.30 గంటల ప్రాంతంలో భారీ శబ్దం రావడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. గత వారంలో ఇదే తరహాలో భారీ శబ్దం వినిపించింది. శబ్దానికి ఇండ్లలోని వస్తువులు కదులుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అయితే శబ్దం మాత్రం ఎక్కడ నుండి వస్తోందో నిర్ధారణ కావడం లేదు. గతంలో బంగారు గనుల తవ్వకం, విపరీతంగా గ్రానైట్ తవ్వకాలు జరగడంతో భూమి లోపల శబ్దాలు బయటకు వినిపిస్తున్నాయన్న చర్చ జరుగుతోంది.

## 16న తులసి మహత్యం ఉత్సవం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
ఈనెల 16న శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో తులసి మహత్యం ఉత్సవం ఘనంగా జరుగనుంది. స్వామివారికి తులసి దళం అత్యంత ప్రీతికరమైనది. శ్రావణ శుద్ధ ద్వాదశినాడు తులసి ఆవిర్భావం జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 7.30 నుండి 9 గంటల వరకు శ్రీగోవిందరాజస్వామి గరుడ వాహనంపై అధిరోహించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. అనంతరం ఉదయం 9 నుండి 10 గంటల వరకు స్వామివారి ఆస్థానం ఘనంగా జరుగనుంది. ఇందులో అర్చకులు తులసి మహత్యం పురాణ పఠనం చేస్తారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు.

## హాకీ జట్టుకు అభినందనలు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
పారిస్ ఒలంపిక్స్ లో భారత్ కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా భారత్ కాకి జట్టుకు అభినందనలు తెలుపుతూ గురువారం జెన్ అకాడమీ క్రీడాకారులు, పోలీస్



కోచింగ్ సెంటర్ క్రీడాకారులు బాలాజీ కాలనీ పూలే విగ్రహం వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెన్ అకాడమీ కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీఎంకు ధన్యవాదములు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాల



కోసం కృషిచేశారని, అదే కోవలో బీసీలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం క్యాబినెట్ సమావేశంలో బీసీలకు చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్లో చట్టం చేసే వరకు పోరాటం చేస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. నారాయణ గౌడ్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర జనాభాలో బీసీలు 60 శాతం పైగా ఉన్నారని, చట్ట సభలైన అసెంబ్లీ, పార్లమెంట్లో బీసీ లా ప్రాతినిధ్యం జనాభా కనుగుణంగా సభ్యులు లేరన్నారు. బీసీలకు రక్షణ చట్టం త్వరగా అమలు చేయాలని, స్థానిక సంస్థలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు యధావిధిగా కొనసాగించాలని సీఎంను కోరారు.

## శాంతిపురం మండలంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల నిర్వహణ

శాంతిపురం ఆగస్టు 8 సూర్యవాస్తవం
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శాంతిపురం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో (ఎస్ ఎం సి) యాజమాన్య ఎన్నికలు నిర్వహించారు. ఆయా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన ఈ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ప్రతి తరగతిలో ముగ్గురు సభ్యులను ఎన్నుకొని గెలుపొందిన సభ్యులచే పాఠశాల చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ ఎన్నుకున్నారు. రాళ్లబూదుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ పదవి కోసం ఇద్దరు పోటీ పడగా గెలుపొందిన సభ్యుల ద్వారా ఓటింగ్ పద్ధతిలో చైర్మన్ గా ప్రకాష్ ను ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా ప్రభావతిని ఎన్నుకొన్నారు. తుమ్మిసి ఏపీ మోడల్ స్కూల్ చైర్మెన్ గా వెంకటాచలం (రవి )వైస్ చైర్మెన్ గా శ్యామలమ్మ, రాళ్లబూదుగూరు ఎం.పీ.పీ పాఠశాల అధ్యక్షులుగా పురుషోత్తం ను,ఎన్నుకొని గెలుపొందిన వారిచే ప్రధానోపాధ్యాయులు ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యా కమిటీ చైర్మన్ల ఎన్నిక..

గుత్తి ఆగష్టు 8( సూర్య వాస్తవం)

మండల పరిధి పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల హెచ్ఎం ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.అనంతరం నూతన విద్యా కమిటీ చైర్మన్ లను ఎన్నుకున్నారు.గుత్తి పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాల చైర్మన్ గా బి. రాము,వైస్ చైర్మన్ గా బి. హేమావతి, మోడల్ స్కూల్ చైర్మన్ గా పవన్ కుమార్ యాదవ్,వైస్ చైర్మన్ గా విజయ కుమారి,ఉర్దూ స్కూల్ చైర్మన్ గా




షెక్షావలి,కోట ఉన్నత పాఠశాల చైర్మన్ గా రఫీ, వైస్ చైర్మన్ చౌడమ్మ ను ఎన్నుకున్నారు.అలాగే మండలంలోని అన్ని పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్ లు మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు,గుత్తి మండల ఇంచార్జ్ కు కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం నూతన విద్యా కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లకు,నూతన విద్యా కమిటీ సభ్యులకు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, అధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు సన్మానించారు. పాఠశాలల వద్ద ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ వెంకటరామిరెడ్డి ఎస్ఐ నబి రసూల్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కస్తూరిబా పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన 6వ జిల్లా అదనపు కోర్టు జడ్జి..

గుత్తి ఆగస్టు 8( సూర్య వాస్తవం )

పట్టణంలో కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలను గురువారం గుత్తి



మండల న్యాయ సేవా సమితి చైర్మన్, ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి సందర్శించారు. ముందుగా వారికి పాఠశాల ప్రిన్సిపాల్ రుద్రాక్షి స్వాగతం పలికారు.అనంతరం కస్తూరిబా బాలికోన్నత పాఠశాలలో లీగల్ లిటరసీ క్యాంప్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గుత్తి మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్, ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎం. శ్రీహరి పాఠశాలలు పున ప్రారంభమై రెండు నెలలు అయిన తరుణంలో బాలికల సౌకర్యార్థం వసతి గృహములు,క్లాస్ రూములు,వంటగది,బాత్రూంలు,క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ బాలికల సౌకర్యార్థం ఏవైనా సమస్యలు వచ్చినచో మండల న్యాయ సేవ సమితి లో ఫిర్యాదు చేయవలెనని తెలిపారు.సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత అధికారులను పిలిపించి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రుద్రాక్షి,ప్యానల్ అడ్వకేట్ వి.సి గంగాధర్ కుమార్, కోర్టు సిబ్బంది, టైపిస్ట్ ఎస్.సాదిక్ వలి పాల్గొన్నారు.

## పంట నమోదు పై అవగాహన కార్యక్రమం

హిందూపురం రూరల్ ఆగస్టు 8. (సూర్య వాస్తవం)

పూలకుంట రైతు సేవా కేంద్రం నందు సర్పంచ్ మంజునాథ్ ఆధ్వర్యంలో మండలంలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి మరియు రైతులకు పంట నమోదు మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పథకాలను రైతు సేవా కేంద్రం నోటీస్ బోర్డ్ యందు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. అలాగే మండల వ్యవసాయ అధికారి ఆర్. సురేంద్ర నాయక్ మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంట నష్టపరిహారం క్రాప్



ఇన్సూరెన్స్ సున్నా వడ్డీ పంటల కొనుగోలు మొదలగు పథకాలు వస్తాయని తెలియజేశారు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటల సాగు మీద మరియు మొక్కజొన్నలో కత్తెర పురుగు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేశారు ఉద్యాన శాఖ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి మహేష్ రైతు సేవ కేంద్రం సిబ్బంది ,రైతు సోదరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇంటి పట్టాలు కేటాయించండి

హిందూపురం టౌన్ ఆగస్టు 8. (సూర్య వాస్తవం)

హిందూపురంలో జర్నలిస్టులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని గురువారం హిందూపురంలోని జర్నలిస్టులు ఎమ్మెల్యే బాలకృష్ణ రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు ను వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూపురంలోని విలేకరులకు సొంత ఇల్లు లేక బాడుగ ఇళ్లలో జీవనం గడుపుతున్నారని వారికి ఇంటి స్థలాలు కేటాయించి గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు




# నార్పలలో పోటాపోటీగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

నార్పల సూర్య వాస్తవం: (అనంతపురం జిల్లా)





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాలల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన యాజమాన్య కమిటీల ఎన్నికలు పోటాపోటీగా జరిగాయి.గురువారం మండలంలోని 48 పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించడానికి మండల విద్యాధికారులు కృష్ణయ్య ,నారపరెడ్డిలు అన్ని పాఠశాలలో నోటిఫికేషన్ విడుదల చేశారు.అయితే గురువారం ఉదయం 10 గంటల నుంచి సభ్యుల ఎన్నికలు ప్రారంభం కాగా రెండు గంటలకు చైర్మన్ ల పూర్తి కావాలన్న ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సంబంధిత అధికారులు సిద్ధం చేశారు. అయితే నార్పల మండలంలోని నార్పల బాలుర ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాలలో కోరం లేనందున ఎన్నికలు మళ్లీ జరపడానికి విద్యాధికారులు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా బండ్లపల్లి లోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు వర్గాల మధ్య విభేదాల కారణంగా కోరం లేనందున అక్కడ కూడా ఎన్నికలను రద్దు చేశారు ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాఅధికారులు మాట్లాడుతూ తిరిగి ప్రభుత్వం అనుమతించిన మేరకు ఇక్కడ ఎన్నికలు నిర్వహిస్తామని వారు తెలిపారు. నార్పల లోని అంబేద్కర్ కాలని మండల ప్రజా పరిషత్ పాఠశాల చైర్మన్ గా పూజారి చైతన్య, వైస్ చైర్మన్ గా పి రమేష్, ఎంపీపీ పాఠశాల నార్పల మైన్ చైర్మన్ గా వలి, వైస్ చైర్మన్ గా సరస్వతి, ఎంపీపీ స్కూల్ ఉయ్యాలకుంట చైర్మన్ గా సరస్వతి, వైస్ చైర్మన్ గా మనోహర్ ,ఎంపిపి ఉర్దూ పాఠశాల చైర్మన్ షకీరా,వైస్ చైర్మన్ జాకీరా, నార్పల కస్తూర్బా పాఠశాల చైర్మన్ గా గూగూడుకు చెందిన త్రివేణి,వై చైర్మన్ గా శ్రీరాములు ఎంపికయ్యారు. మండలంలోని పాఠశాలలలో పాటశాల యాజమాన్య కమిటీల ఎన్నికలు జరగడానికి టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు,నాగార్జున నాయుడు,ఆకుల ఆంజనేయులు,ఆకుల అరుణ,ఆకుల బాబు,ఆకుల కిషోర్,ఆకుల అనిల్,ఆకుల రవితేజ,కృషి చేశారు.పలువురు వీరిని అభినందించారు.శింగనమల సిఐ శ్రీధర్ గౌడ్ ,ఎస్ఐ ఈశ్వరయ్య బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శరవేగంగా కేంద్రీయ విశ్వవిద్యాలయం పనులు

### శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

నార్పల సూర్యవాస్తవం:

(అనంతపురంజిల్లా)లో శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలంలోని జంతులూరు గ్రామ సమీపంలో కేంద్ర విశ్వవిద్యాలయం పనులు శరవేగంగా జరుగు తున్నయని







శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ తెలిపారు.గురువారం శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండలం జంతలూరు గ్రామసమీపం లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవన సముదాయం, బాలికల వసతి గృహం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్య ధితిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ (సెంట్రల్ యూనివర్సిటీ )భవన నిర్మాణాలను పరిశీలించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి,నేటి ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు హయాంలో ఇక్కడ.2014-19 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారన్నారు.2019-24 మధ్యకాలంలో వైసీపీ ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీని పట్టించుకోకుండా మూలకేసిందన్నారు.ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయన్నారు.2024 ఏడాది లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత నిలబడిపోయిన భవనాల నిర్మాణాలు పనులు తిరిగి ప్రారంభమయా అన్నారు.అవి శరవేగంగా పనులు పూర్తి అవుతున్నాయని ఇంత ప్రతిష్టగాంచిన కేంద్రీయ విశ్వవిద్యాలయం శింగనమల నియోజకవర్గంలో ఏర్పడడం ఎంతో అదృష్టమన్నారు.అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు సెంట్రల్ యూనివర్సిటీ కావాలని, ఆరోజు సీఎం చంద్రబాబు చేసిన ప్రయత్నమే ఈరోజు మనకు ఈ యూనివర్సిటీ వచ్చిందన్నారు.ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు కూడా ఇక్కడ విద్యనభ్యసిస్తారు,శింగనమల నియోజకవర్గానికి ఇది ఒక ఐకాన్ గా మారుతుందన్నారు.ఆరోజు చంద్రబాబు ఈ యూనివర్సిటీ ని తీసుకొచ్చారని,ఇప్పుడు పూర్తి చేసేది కూడా సీఎం చంద్రబాబు సారధ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే కితాబిచ్చారు.ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,టీడీపినయకులు,కేంద్రీయ విశ్వవిద్యాలయం బోధన, బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంతకు రింగ్ రోడ్డు నిర్మించాలి

- : పార్లమెంట్ లో ప్రశ్నోత్తర సమయంలో మాట్లాడిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ
- : తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

అనంతపురం (సూర్య వాస్తవం):

అనంతపురం నగరానికి రింగ్ రోడ్డు నిర్మించాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కోరారు. గురువారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ లో ప్రశ్నోత్తర సమయంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నగరానికి రింగ్ రోడ్డు నిర్మించాలని రోడ్డు మరియు ట్రాన్స్పోర్ట్ మంత్రిని కోరారు. తన ప్రశ్నకు స్పందించినందుకు గౌరవ రోడ్డు మరియు ట్రాన్స్పోర్ట్ మంత్రి నితిన్ గడ్కరీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ యొక్క ఖచ్చితమైన దశ గురించి తాము తెలుసుకోవాలనుకుంటున్నామని మరియు ఈ ప్రాజెక్ట్ ప్రారంభానికి ఎలా ముందుకు వెళ్లాలో మాకు తెలియజేయాలని కేంద్ర మంత్రిని ఎంపీ అంబికా కోరడం జరిగింది. ప్రజల కోసం అతి ప్రధానమైన అవసరం అనంతపురం నగరానికి రింగ్ రోడ్డు అని, అనంతపురం - బుక్కరాయసముద్రం చెరువు మరియు దేవరకొండ వంటి భౌగోళిక పరిమితుల కారణంగా ప్రధానంగా పడమర వైపు దిశగా అనంతపురం నగర విస్తరణ చెందుతోందన్నారు. దీనివల్ల ప్రస్తుత జాతీయ రహదారి 44 బైపాస్ కుడి మరియు ఎడమ వైపునే ముఖ్యంగా పరిశ్రమ, వాణిజ్య మరియు వసతి వృద్ధికి దారితీస్తుందన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ బైపాస్ రోడ్ ఒక ప్రాథమిక బైపాస్ నుండి స్థానిక రహదారిగా మారింది, అధిక రద్దీ కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వంతెనల నిర్మాణం జరిగినప్పటికీ, అవి పెరుగుతున్న రద్దీని తగ్గించేందుకు తగినవి కావని, ఫలితంగా నగరంలో అధిక రద్దీ ఏర్పడుతోందని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, అనంతపురం మాస్టర్ ప్లాన్లో, ఒక సుదీర్ఘ అధ్యయనం ద్వారా ఆమోదం పొందిన తరువాత, రెండవ బైపాస్ రహదారి ప్రతిపాదన ఉందని, ఈ కొత్త బైపాస్ రహదారి నగర రద్దీని తగ్గించడానికి మరియు ట్రాఫిక్ను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఉద్దేశించబడిందన్నారు. ఇది ప్రస్తుత ఎన్ .హెచ్ 44 బైపాస్ కి వెలుపల ఉన్న నగర దశల వికాసానికి సరిపోయే విధంగా ఈ రెండవ బైపాస్ అమలు నగర రద్దీ ప్రవాహాన్ని మెరుగుపరచడం మరియు నగర



పెరుగుదలను కొనసాగించడం కోసం అత్యంత ప్రధానమైనదన్నారు. బైపాస్ రోడ్ రద్దీ నగర రహదారి మరియు యన్ . ఏచ్ 44 కి సంబంధించిన ట్రాఫిక్ ని ప్రభావితం చేస్తుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర మంత్రి ఈ సమస్యను పరిగణనలోకి తీసుకొని, ఎన్ . హెచ్ 44 రెండవ బైపాస్ రోడ్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వమని ఎంపీ కోరారు. దీనికి రోడ్డు మరియు ట్రాన్స్పోర్ట్ మంత్రి సానుకూలంగా స్పందించి ఈ విషయమై తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఈ -మోడల్ స్కూల్ చైర్మన్‌గా మోదిన్

గుంతకల్లు ప్రతినిధి ( సూర్య వాస్తవం అనంతపురం జిల్లా)

గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం లోని పలు ప్రభుత్వ పాఠశాల లో స్కూల్ కమిటీ చైర్మన్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా మోడల్ స్కూల్ చైర్మన్ గా మోదిన్ ని , వైస్ చైర్మన్ ఆదిలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .స్కూల్ కమిటీ చైర్మన్ మోదిన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో మైనార్టీలకు తగు న్యాయం చేస్తూ తను ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పని చేసినందుకు గాని శాసనసభ్యుడు గుమ్మనురు జయరాం ఈశ్వర్ నన్ను గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని తెలియజేశారు . ఈ కార్యక్రమం లో కత్రిమల ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాస రెడ్డి, జింకల సంజీవ, గౌస్ పీరా, బొమ్మ మోహన్, అప్పన్న గారి కుమార్, పసుల శ్రీరాములు,వడ్డే శివ,తేల్ బాషా,తిమ్మప్ప,హమాలీ గోపాల్,అశోక్, బెళగం షేక్షవాలి తదితరులు పాల్గొన్నారు



## తాహసిల్దార్ శ్రీధర్ మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన. జనసేన పార్టీ నాయకులు

గుంతకల్లు ప్రతినిధి (సూర్య వాస్తవం అనంతపురం జిల్లా)

గుంతకల్లు నియోజకవర్గం పామిడి తాసిల్దార్ శ్రీధర్ మూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు జనసేన పార్టీ నాయకులు ధనుంజయ. ఈ కార్యక్రమంలో ఆయన



మాట్లాడుతూ మండలంలో ప్రజలకు రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా పనిచేస్తే మండలం అభివృద్ధి జరుగుతుందని జనసేన పార్టీ నాయకులు తాసిల్దార్ కి తెలియజేశారు .అనంతరం తాసిల్దార్ నా పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పని ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఏ పనైనా అందరికీ అనుకూలంగా ఉండి అభివృద్ధికి తోడ్పడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామిడి మండల నాయకులు వేణుగోపాల్, పెన్న ఓబులేసు,లాలూ స్వామి, శ్రీనివాసులు,నక్క రామాంజనేయులు, తాడిపత్రి సిద్దయ్య, డాక్య నాయక్, వన్నూరు వలి, నవీన్, సురేష్, రవితేజ, గోపాల్, ప్రవీణ్,సుంకప్ప అశోక్,రామాంజనేయులు, వెంకటేష్, బోయ అంజి, మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## సప్తగిరి సర్కిల్ వద్ద తాత్కాలికంగా డ్రైనేజీ నిర్మాణం చేపడతాం

### నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం (సూర్య వాస్తవం):

అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్ద మురుగునీరు రోడ్డు మీదకు రాకుండా తాత్కాలికంగా డ్రైనేజీని నిర్మిస్తామని మేయర్ మహమ్మద్ వసీం తెలియజేశారు.



గురువారం ఆయన డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, అధికారులతో కలిసి మురుగునీరు రోడ్డు మీదకు వస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. జాతీయ రహదారి వెడల్పు చేయడంలో భాగంగా అనంతపురంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. లలిత కళా పరిషత్ నుంచి జిల్లా గ్రంథాలయం వరకు డ్రైనేజీ కాలువ నీరు రోడ్డు మీదకు రావడంతో ఆ ప్రాంతంలో ఉన్నటువంటి షాపు యజమానులు, ఆ ప్రాంతంలో వెళ్లే వాహనదారులు ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు అనేకసార్లు నా దృష్టికి తీసుకువచ్చారన్నారు. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ఆలస్యం అవుతుండడంతో అప్పటివరకు తాత్కాలికంగా డ్రైనేజీ నిర్మాణము చేపట్టి సమస్య తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాంజనేయులు, సైపుల్ల బేగ్, నగరపాలక ఈ ఈ సూర్యనారాయణ జాతీయ రహదారుల విభాగం సుధాకర్ రెడ్డి, డిఇ సుభాష్పాల్గొన్నారు,

## ఆర్డిఓ కార్యాలయం బురదమయం..

పత్తికొండ ( సూర్య వాస్తవం, కర్నూలు జిల్లా):

ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తూ పోతూ ఉంటారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు పత్తికొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రాంగణా%శీ% బురదతో రొచ్చుగా మారింది.... దీంతో కార్యాలయాలకు వివిధ అవసరాల నిమిత్తం వచ్చే ప్రజలు , అధికారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.ఎక్కడ జారితే బురదలో పడిపోతామో అని ఆందోళన చెందుతున్నారు. కార్యాలయంలో ఎక్కడ పడితే అక్కడ గుంతలుగా మారింది. దీంతో పాదచారులకు ఇబ్బందిగా మారింది. ఆ ప్రాంగణంలో అడుగు పెట్టాలంటే గాలిలో ఫీట్లు వేయాలన్సి పరిస్థితి ఏ ర్పడుతోందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలు శుభ్రంగా ఉండేలా పాలకులు, అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## ఆరు ఇసుక ట్రాక్టర్లు సీజ్

### -తహసీల్దార్ ఖాజాబీ

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :
అక్రమంగా తరలిస్తున్న ఆరు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. తహసీల్దార్ ఖాజాబీ మీడియాకు తెలిపిన వివరాల మేరకు..







నిమ్మనపల్లె మార్గం నుండి మదనపల్లెకు గురువారం ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తీసుకొస్తు న్నట్లు రెవిన్యూ అధికారులకు సమాచారం అందిందన్నారు. వెంటనే బసినికొండ వద్దకు వెళ్లిన విఆర్వో నిమ్మనపల్లె నుండి వస్తున్న ఆరు ఇసుక ట్రాక్టర్లకు అనుమతి లేదని గుర్తించి వాటిని మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ ఆవరణకు తీసుకురావడం జరిగిందన్నారు. విచారించి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు నిర్ధారణకు వచ్చి ఆరు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలిపారు.

## పోక్సో కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :
మైనర్ బాలికను గాయపరిచిన ముద్దాయికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ చిత్తూరు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎన్.శాంతి తీర్పు చెప్పారు. ఇందుకు



సంబంధించి ఏపీపీ శైలజ, మదనపల్లె 2 టౌన్ సీఐ యువరాజు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణం లోని చంద్రకాలనీకి చెందిన మూడేళ్ల మైనర్ బాలికను గాయపరిచిన నిందితుడు రమేశ్‌పై 2017లో అప్పటి టూ టౌన్ సీఐ పోక్సో కేసునుహుమోదు చేశారని తెలిపారు. ఈ కేసు చిత్తూరు పోక్స్ కోర్టులో కొనసాగిందని చెప్పారు. పూర్వాపరాలను విచారించిన కోర్టు న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితునికి ఏడేళ్ల సాధారణ జైలు శిక్ష, వెయ్యి రూపాయల అపరాధ విధిస్తూ తీర్పు చెప్పారు. అపరాధం చెల్లించిన యెడల మరో రెండు నెలల పాటుసాధారణ జైలు గడపాలని తీర్పులో పేర్కొన్నట్లు చెప్పారు.

## ఐటిఐ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి...

### టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డి భార్గవ్

మైదుకూరు సూర్య వాస్తవం
కడప జిల్లా జమ్మలమడుగు రెవిన్యూ డివిజన్ పరిధిలోని రవాణా సౌకర్యం లేని తొండూరు ఐటిఐ పరీక్షా కేంద్రాన్ని మార్చి పోరుమామిళ్ల తదితర ప్రాంతాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉ పాధ్యక్షుడు రెడ్డి భార్గవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జమ్మలమడుగు ఆర్డిఓ శాంతమ్మకు వినతి పత్రం అందజేశారు. ఐటిఐ కన్వీనర్ ప్రైవేట్ యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్నారు అన్నారు. పరీక్షా కేంద్రం దూర ప్రాంతంలో ఉండడం వల్ల అనేక ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయన్నారు. సమయానికి బస్సులు దొరకక విద్యార్థుల అవస్థలు పడుతున్నారన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఫిర్యాదు చేయగా కన్వీనర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాలను మార్పు చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు చేతన్ రెడ్డి రామాంజనేయులు రెడ్డి రాజేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయ పద్ధతులుపై అవగాహన

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)
రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వాటి ద్వారా రైతులందరూ అభివృద్ధి లోకి రావాలని టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి తనయుడు సాయి వికాస్ రెడ్డి సతీమణి ముక్కా శిరీషా రెడ్డి అన్నారు. రైల్వే కోడూరు మండలంలో పర్యావరణానికి ఇతమై రైతులకు వరమైన ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులకు చక్కటి ఆదాయంతో పాటు అధిక దిగుబడులను కూడా వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా దళిత , గిరిజన మహిళలకు కార్పొరేషన్ ద్వారా డ్రమ్ములు పట్టలు పంపిణీ చేశారు. రైతులకు అవసరమయ్యే ప్రతి పథకము రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నదని ప్రతి ఒక నిరుపేద రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొంది రానున్న రోజుల్లో లాభాల బాటలో రైతులు పైనుంచి అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకుని రానున్న రోజుల్లో మరింత ఆదాయాన్ని పొందే మార్గాలను ఎంచుకోవాలని ఆమె రైతులకు సూచించారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాలలో రైతులకు అవసరమయ్యే ప్రతి పథకాన్ని సంబంధిత వ్యవసాయ కార్యాలయాల్లో సంప్రదించి రైతులే రాజుగా ఎదగాలని ముక్కా శిరీషా రెడ్డి ఆకాంక్షించారు.



# జిల్లాలో 58 మంది ఎస్ ఐల బదిలీలు

### ఉత్తర్వులు జారీ చేసిన కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్

### కడప వన్ టౌన్ ఎస్ఐ గా అమర్నాథ్ రెడ్డి, చిన్న చౌక్ ఎస్ఐగా రాజరాజేశ్వర్ రెడ్డి

కడప బ్యూరో సూర్యవాస్తవం
జిల్లాలో భారీగా ఎస్ఐల బదిలీలు జరిగాయి. జిల్లాలో పనిచేస్తున్న 58మంది ఎస్ఐ లను ఒకేసారి బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు.
బదిలీపై ఆయా పోలీస్ స్టేషన్లకు వచ్చిన కొత్త ఎస్ఐల వివరాలు ఇలా ఉన్నాయి. జి అమర్నాద్ రెడ్డి (కడప వన్ టౌన్), కే ప్రదీప్ నాయుడు (కడప తాలూక), తయార్ హుస్సేన్ ( కడప తాలూకా పీఎస్), కేబి మల్లికార్జున (విఆర్ కడప), ఎన్ రాజరాజేశ్వర్ రెడ్డి (చిన్నచౌక్), యువై జయరాములు (రిమ్స్), ఎస్ కె ఎం హుస్సేన్ (కడప టూ టౌన్), ఎమ్ సిద్దయ్య (కడప టూ టౌన్), జి మధుసూదన్ రెడ్డి ( పెండ్లిమర్రి), ఏ మంజునాథ్ (వి ఎన్ పల్లి), ఎం ఎన్ సంజీవ రాయుడు (వల్లూరు), బి శివప్రసాద్ (ఒంటిమిట్ట), టీవీఎన్ చిరంజీవి( సిద్ధవటం), పీసీ జయ గోపాల్( పిసిఆర్ కడప), ఎం.వి అనిల్ కుమార్ (పులివెందుల), వి నారాయణ (పులివెందుల, ఎం రంగారావు (వేంపల్లి), ఈ తిరుపాల్ నాయక్ ( వేంపల్లి), పి తులసి నాగప్రసాద్ (సింహాద్రిపురం), బి పెద్ద ఓబన్న (తొండూరు), సి లక్ష్మీనారాయణ (విఆర్ కడప), బి మధుసూదన్ రావు ( లింగాల ), ఎం భాస్కర్ రెడ్డి ( ఆర్కే వ్యాలీ), పి ప్రవీణ్ కుమార్ ( వేముల), బివి కృష్ణయ్య (చక్రాయపేట), ఎస్ శ్రీనివాసులు (ప్రొద్దుటూరు వన్ టౌన్) హైమావతి (ఏ ఆర్ కడప), జే ధనుంజయుడు (ప్రొద్దుటూరు టౌన్), కే వెంకటరమణ (రాజుపాలెం), ఏ యోగేంద్ర (ప్రొద్దుటూరు 3 టౌన్),జెడ్ జ్యోతి (సిసిఎస్ కడప), ఎం భాస్కర్ ( ప్రొద్దుటూరు ట్రాఫిక్), ఎండి రఫీ (ప్రొద్దుటూరు రూరల్), ఎస్ సుబ్బారావు (మైదుకూరు), జై రవికుమార్ ( బద్వేల్), ఎస్ వినోద్ కుమార్ (దువ్వూరు), జె చంద్రశేఖర్ ( బి మఠం), బి రామకృష్ణ (అట్లూరు), చాపల రాజు ( బి కోడూరు), ఆర్ వి కొండారెడ్డి ( పోరుమామిళ్ల), కే చిరంజీవి ( కలసపాడు), పి హనుమంతు (కాశినాయన), బి.నాగమురళి (ఎర్రగుంట్ల), ఎం విష్ణు నారాయణ (ఎర్రగుంట్ల),బి రామకృష్ణ ( జమ్మలమడుగు), కే సుబ్బారావు (పెద్దముడియం), ఏ విద్యాసాగర్ (కొండాపురం), ఎల్ తిమోతి ( కలమల్ల), జి హృషికేశవరెడ్డి (తాళ్లప్రొద్దుటూరు), బాల అంకయ్య ( కడప డిఎస్పి), ఆర్ మురళి మోహన్ ( డిఎస్బి కడప), సి శ్రీనివాసులు ( దిశ కడప), ఏఎస్ఎన్ కుమార్ (డిఆర్ బి కడప), టి.సంజీవరెడ్డి(డిసిఆర్బి కడప), కె.మరియన్న (డిటిసి కడప), పి ప్రతాపరెడ్డి (కడప ట్రాఫిక్), సుబ్రహ్మణ్యం (కడప ట్రాఫిక్), ఎస్ అనసూయ (దిశ కడప), ఆర్. రాఘవేంద్రా రెడ్డి ప్రొద్దుటూరు టూటౌన్), యు ప్రతాపరెడ్డి( కమలాపురం) నూతన ఎస్ఐలు గా బదిలీ పై వచ్చారు.

## కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లును టిడిపి, జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు పార్లమెంటు లో అడ్డుకోవాలి : ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లును టిడిపి, జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు పార్లమెంటు లో అడ్డుకోవాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఎంపీజే సభ్యులు, ఇన్సాఫ్ మాజీ కార్యదర్శి షరీఫ్ లతో కలిసి స్థానిక పుట్టపర్తి సర్కిల్ నందు ప్లక్ కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ముస్లింల భూ యాజమాన్య హక్కులను హరించేందుకు, ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చే కుట్రలో భాగంగా వక్ఫ్ బోర్డు ఆస్తులను సైతం కాజేయడానికి ఏకంగా 40 సవరణలు చేసి సవరణ బిల్లును లోక్ సభలోను రాజ్యసభలోను ప్రవేశపెట్టి ఆమోదించుకోవాలని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ బిల్లును ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన పార్టీ ప్రజాప్రతినిధులు పార్లమెంటులో పెట్టకుండా అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే కడప జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష, కార్యదర్శి మహ్మద్ రఫీ, మీడియా




కార్యదర్శి అస్లాం ఎంపీజే కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం
ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం జరిగిన యాజమాన్య పాఠశాల కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో ఏ పాఠశాలలో కూడా ఎలాంటి ఘర్షణలు గొడవలకు చోటు చేసుకోకుండా



లక్కిరెడ్డిపల్లి సిఐ జీవన్ గంగానాధ బాబు, ఎస్సై విష్ణువర్ధన్ మండలంలో అన్ని పాఠశాలలు పర్యవేక్షించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేటట్లు చూశారు. మండలంలో ఏపీ మోడల్ చైర్మన్ గా ఎనమల మని,వైస్ చైర్మన్ గా చలపతి, జాంద్రపల్లి హైస్కూల్ చైర్మన్ భువనేశ్వరయ్య,దేవలంపల్లి హై స్కూల్ వీరాంజనేయులు, దిన్నపాడు పర్వత్ రెడ్డి గారి పల్లె హై స్కూల్ చైర్మన్ వెంకటరమణ,లక్కిరెడ్డిపల్లి జడ్పీ బాలుర విజయ మోహన్, బాలికల హై స్కూల్ కు గంగాదేవి, అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల చైర్మన్ శివమ్మ, కేజీబీవీ చైర్మన్ చెల్లు రమణమ్మ, ఎన్నికయ్యారు.దిన్నెపాడు జాంద్రపల్లి, పర్వత రెడ్డి గారి పల్లె లక్కిరెడ్డిపల్లి ఉర్దూ పాఠశాలలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని ఎంఈఓ 1 చక్రే నాయక్ 2 వెంకటసుబ్బయ్యలు తెలిపారు. దియ్యాలవాండ్లపల్లె ప్రాథమిక పాఠశాలలో ఎన్నికలు జరగాల్సి ఉందని వారు తెలియజేశారు.

## సమగ్ర సస్యరక్షణతో అధిక దిగబడులు పొందవచ్చు

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం
సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు పొందవచ్చునని లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి పేర్కొన్నారు. గురువారం గంగనపల్లిలోని వేరుశనగ పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలలో చీడపీడల నివారణకు రసాయనక పురుగుల మందులు వాడకంతో పాటు సేంద్రీయ ఎరువులు, కషాయాలు పంటలకు ఉ



పయోగించుకోవచ్చు అన్నారు.పసుపు,జిగురు పల్లాలు నివారణకు నీమాస్త్రం,అజ్ఞాస్త్రం, బ్రహ్మాస్త్రం మొదలగు కషాయాలు ఉ పయోగించుకోవచ్చునన్నారు.సమగ్ర సస్యరక్షణలో ఎరువులు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ప్రకృతి ఎరువులు వాడకం వలన పంటలు నాణ్యతతో పాటు మంచి దిగుబడులు వస్తాయని రైతులకు సూచించారు. వ్యవసాయ క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాలలో రైతులకు ప్రకృతి ఎరువులు కషాయాలపై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు అనూష, నాగరాజు రైతు భరోసా కేంద్రాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్స్ ద్వారా నమోదు శాతం పెంచండి

### అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి సూర్య వాస్తవం
పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు చదువును మధ్యలో మానేసిన విద్యార్థులు,కార్మికులు వివిధ సంఘాల సభ్యులు తదితరుల సౌకర్యార్థం ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా కల్పించిన ఓపెన్ స్కూల్స్ లో నమోదు శాతాన్ని పెంచాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ సూచించారు.గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్,ఓపెన్ స్కూల్స్ అన్నమయ్య జిల్లా కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజుతో కలిసి ఓపెన్ స్కూల్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నిరక్షరాస్యతను నిర్మూలించాలన్నారు.వివిధ కారణాల చేత బడి మధ్యలో మానేసిన,పదవ తరగతి ఫెయిల్ అయిన 14 సంవత్సరాలు నిండిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన మధ్యలో కళాశాల మానేసిన 15 సంవత్సరాల నిండిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్మీడియట్ పరీక్ష రాసుకునేందుకు అవకాశం ఉందన్నారు.కావున ఓపెన్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ తో పాటు ఇతర అధికారులు,విద్యాశాఖ అధికారులు ఓపెన్ స్కూల్స్ ద్వారా బడి మానేసిన వారికి,ఫెయిల్ అయిన వారికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల గురించి అవగాహన కల్పించి ఓపెన్ స్కూల్స్ లో నమోదు శాతాన్ని పెంచడమే కాకుండా అన్నమయ్య జిల్లాను నిరక్షరాస్యత రహిత జిల్లాగా తయారు చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

## హౌసింగ్ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

అన్నమయ్య జిల్లా సూర్యవాస్తవం
గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పేదలందరికీ ఇళ్ల నిర్మాణం పథకంపై సబ్



కలెక్టర్లు, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బంది తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకు మొత్తం 78221 ఇళ్ళు కేటాయించబడ్డాయని, వీటిల్లో 82% గ్రౌండింగ్ అయ్యాయని మిగతా వాటిని త్వరగా గ్రౌండింగ్ చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా, మదనపల్లిలో మాత్రమే కొంత మెరుగ్గా 46% పూర్తయ్యాయని, మిగతా నియోజకవర్గాలలో త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇదివరకే ఈ పథకం కింద రిజిస్టర్ అయిన లబ్ధిదారులు కొత్త పథకంలోకి మారడానికి వీలు లేదన్నారు. జియో ట్యాగ్ చేయబడని 893 ఇళ్లను త్వరగా జియో ట్యాగ్ చేయాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్, రాజంపేట మరియు మదనపల్లి సబ్ కలెక్టర్లు, రాయచోటి ఆర్డిఓ, వారంలో కనీసం మూడుసార్లు ఇళ్ల నిర్మాణం పై సమీక్షించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి మరియు రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘ స్వరూప్, నైదియాదేవి, రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ పిడి శివయ్య, అసిస్టెంట్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిని వేధించిన కేసులో నిండుతుడికి జైలు శిక్ష మరియు జరిమానా

### వన్ టౌన్ సిఐ శ్రీకాంత్

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో అమ్మాయిని విధించారనే విషయంలో నమోదైన కేసులో నిండుతుడికి గురువారం కోర్టు 3 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 8 వేల జరిమానా విధించినట్లు వన్ టౌన్ సిఐ శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2019 సంవత్సరంలో రామేశ్వరం కు చెందిన ఒక అవివాహితను అదే వీధికి చెందిన పొట్టిపాటి శ్యామ్ అలియాస్ కిరణ్ ప్రేమించమని, వెంటపడి వేధిస్తున్నాడని ఆమ ఇచ్చిన పిర్యాదు పై అప్పటి యస్.ఐ నారాయణ యాదవ్ కేస్ రిజిస్టర్ చేసి, ఛార్జ్ షీట్ కోర్టు లో ఫైల్ చేశారని వివరించారు. కాగా ఈ కేసులో గురువారం ప్రొద్దుటూరు ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, నిందితుడు అయిన పొట్టిపాటీ శ్యామ్ అలియాస్ కిరణ్ కు మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 8 వేల రూపాయలు జరిమానా ను విధించారని తెలిపారు. ఈ కేస్ లో శిక్ష పడేటట్లు చేసిన ఏపిపి బి.స్వప్న ను, అప్పటి యస్.ఐ నారాయణ యాదవ్ మరియు కోర్టు కానిస్టేబుల్ అయిన బి. రాజేంద్ర ప్రసాద్, సుధాకర్ లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అభినందించారని వివరించారు.

## శ్రావణ మాస తొలి శనివారం సందర్భంగా వెల్లాల కు పాదయాత్ర

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ఈ నెల 10వ తేదీ మొదటి శ్రావణ శనివారం సందర్భంగా రేపు వెల్లాల కు పాదయాత్ర నిర్వహిస్తున్నామని నిర్వాహకులు హరిహరన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొద్దుటూరు పాత మార్కెటు లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానము నుండి రాజుపాలెం మండలంలోని శ్రీ వెల్లాల సంజీవరాయ ఆంజనేయ స్వామి దేవస్థానము వరకు పాదయాత్రగా శనివారం ఉదయం 5 గంటలకు వెళ్తున్నామని వివరించారు. కావున పాల్గొనదలచిన వారు నేడు మధ్యాహ్నం 12గంటల లోపు తెలియజేయాలని కోరారు. భక్తులకు మార్గమధ్యంలో అల్పాహారము, అలాగే మధ్యాహ్నం అన్న ప్రసాదము ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.

## కడప మీదుగా వేలాంగిణికి ప్రత్యేక రైలు

కడప బ్యూరో సూర్యవాస్తవం
ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ముంబైలోని బాంద్రా టెర్మినల్ నుంచి వేలాంగిణికి ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాంద్రా టెర్మినల్ నుంచి ఆగస్టు 27, సెప్టెంబర్ 6, తిరుగు ప్రయాణంలో వెలంకణ్ణి నుంచి 29 ఆగస్టు, సెప్టెంబర్ 8 తేదీలలో పుణే, గుంతకల్, కడప, రేణిగుంట, విల్లుపురం మీదుగా ప్రయాణిస్తుందని ఆయన తెలిపారు.

## నాగుల చవితి పర్వదినంగా ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): శ్రావణ శుద్ధ చవితి నాడు విశేషంగా నిర్వహించే నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని పలు పుట్టల వద్ద,



ఆలయాల్లోని నాగుల కట్ట వద్ద భక్తులు, ముఖ్యంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. తమను కాపాడమని కోరుతూ పుట్టల్లో పాలు పోసి చలివిడి, నువ్వుల ఉండలను నైవేద్యంగా సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని పుట్టవీధిలో భక్తులు పుట్టవద్ద పూజలు చేసేందుకు తెల్లవారు జామునే చేరుకున్నారు. స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని నాగుల కట్ట వద్ద భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని నాగదేవతా విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. దేవతా విగ్రహాల చుట్టూ ప్రదక్షణలు చేశారు. కుటుంబ సభ్యులతో సహ పుట్టలు, విగ్రహాల వద్ద పూజలు చేసి రక్షాదారం కట్టుకున్నారు. ముక్తి రామలింగేశ్వర ఆలయం, రతనాల వేంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు ఆలయాలలోని నాగదేవతా విగ్రహాలకు, గంగమ్మ ఆలయం వద్ద పుట్టల వద్ద ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు.

## మాజీ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కెవి రమణారెడ్డి వర్ధంతి సందర్భంగా మొక్కల పంపిణీ

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): మాజీ జిల్లా బీజేపీ అధ్యక్షుడు, గోపికృష్ణ విద్యాసంస్థల అధినేత కెవి రమణారెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక గోపికృష్ణ స్కూల్ నందు మొక్కల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కడపజిల్లా బీజేపీ అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విచ్చేశారు. వారు కోనేటి రమణారెడ్డి కి



నివాళులు అర్పించి, స్వర్గీయ రమణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు కోనేటి కృష్ణప్రదీప్ రెడ్డి, సందీప్ రెడ్డి 500 మందికి నిత్యావసర వస్తువులు, మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ అమ్మకు ఒక చెట్టు అని మోడీ ఇచ్చిన నినాదంతో ఇక్కడ స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, బీజేపీ నాయకులు అసెంబ్లీ కోకన్వీనర్ పర్లపాడు గౌరి శంకర్, రవి, గురు, కొండయ్య, విక్రాంత్, ప్రొద్దుటూరు ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్ లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సాఫీగా సాగిన పాఠశాల కమిటీ ఎన్నికలు

రాయచోటి సూర్య వాస్తవం
రాయచోట లోని పలు ప్రాంతాలలో పాఠశాల కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా సాగాయి ఎక్కువ శాతం టిడిపి పార్టీ వారే చైర్మన్ వైస్ చైర్మన్ కైవసం చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా వీరబల్లిలోని వంగిమల గ్రామం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కల్లూరు రామ్మోహన్ రెడ్డి (సొసైటీ ప్రెసిడెంట్) ఆధ్వర్యంలో చైర్మన్ గా జి. వాని వైస్ చైర్మన్ గా కే. రాజా లను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా గ్రందే వా%శీ%డ్ల పల్లిలో బీసీ నాయకులు రవిశంకర్ ఆధ్వర్యంలో హై స్కూల్ చైర్మన్ నర్సింలు ఎంపీపీ పాఠశాల చైర్మన్గా బుగ్గల గీతాలను ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పద్మనాభ రెడ్డి ప్రతాప్ రెడ్డి జనార్ధన టిడిపి మహిళా అధ్యక్షురాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# రక్తదాన శిబిరం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం, కస్టమ్స్ ప్రివెంటివ్ విభాగం సంయుక్తంగా మహిళా వర్సిటీలోని ఆరోగ్య కేంద్రంలో



గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ జే.కాత్యాయని, అసిస్టెంట్ కమిషనర్ కస్టమ్స్ డివిజన్ బ్రాంచ్ సి.విజయ భాస్కర్ ప్రారంభించారు. రక్తదానం ప్రాముఖ్యతను, రక్తదానం ద్వారా ప్రాణదానం ఒక గొప్ప అవకాశమన్నారు. ముప్పై మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.అనన్య, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.పి. నీరజ, డా.బి.సుజాత, డా.ఎస్.శాంతి, డా.వి.భార్గవి, డా. వై.సునీత, డా.కె.ఆర్. పద్మ, డా. బి.వైశాలీ, డా.హేమలేత, దివ్య పాల్గొన్నారు.

## సీపీఎస్ బాధితుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి




2004 సెప్టెంబర్ 1 నుంచి నేటి వరకు 4 లక్షల మంది ఉద్యోగులకు ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రత లేకుండా సీపీఎస్ విధానం కారణంగా తీవ్రంగా నష్టపోతూ వచ్చారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ తెలిపారు. సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యోగుల సమస్యలపై వచ్చేనెల ఒకటో తేదీన విజయవాడలో మన పెన్షన్.. మన హక్కు అనే నినాదంతో ఉద్యోగుల ఆత్మీయ సభ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మీయ సభకు సీపీఎస్ ఉద్యోగులందరూ హాజరు కావాలని కోరారు.

## గంజాయి అమ్మకాలు పూర్తిగా అరికట్టాలి: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలైన తిరుమల, తిరుపతిలో పరిసరాలలో గంజాయి అమ్మకాలను పూర్తిగా అరికట్టాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు.



ఈ మేరకు గురువారం జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ను కలసి మత్తు పదార్థాలు నగరంలో లేకుండా చూడాలని వినతి పత్రం అందజేశారు. గంజాయి అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతుండటంతో యువత పెడదోవ పడుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయంలో మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు అభినయ్ రెడ్డిలు తిరుపతిని గంజాయి కేంద్రంగా మార్చారని ఆరోపించారు. గంజాయి, డ్రగ్స్ ను అరికట్టేందుకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ చెప్పినట్లు తెలియజేశారు. అలాగే దొంగ ఓట్ల కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని కోరారు. కేసు నమోదు అయ్యి ఏడు నెలలు అవుతున్నా పురోగతి లేదన్నారు. దొంగ ఓట్లతో గెలిచేందుకు చూసిన భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. దొంగ ఓట్ల కేసు దర్యాప్తును వేగవంతం చేసి పాత్రధారులనే కాకుండా సూత్రధారులను శిక్షించాలని ఆయన కోరారు.

## నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

కుప్పం ఆగస్టు 8 సూర్య వాస్తవం

కుప్పం-తిరుపతి నూతన బస్సును తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు కుప్పం ఆర్టీసీ డిపోలో గురువారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం బస్సును శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయం వరకు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో కుప్పం ఆర్టీసీ డిపోను ఇప్పటికే ప్రక్షాళన చేసామన్నారు. కుప్పం ఆర్టీసీ డిపోలో ఇప్పటికే పలు నూతన బస్సులను ప్రారంభించామన్నారు. రానున్న రోజుల్లో కుప్పం డిపోకు విద్యుత్ చాలక బస్సులు తీసుకొస్తామన్నారు. కుప్పం ఆర్టీసీ డిపోను ఆదర్శ డిపోగా తీర్చిదిద్దడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆర్టిసి డిఎం పెంచలయ్య, మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్, ఏ. నరసింహులు, బలరాం, కౌన్సిలర్ జిమ్ దాము, నేతలు జాకీర్, డాక్టర్ వెంకటేష్, సత్యేంద్ర శేఖర్, ప్రతాప్ కుమార్, శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.




# అంతరాయం లేని విద్యుత్ అందించాలి

విద్యుత్ ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన
విద్యుత్తు బకాయిలను వసూలు చేయండి
ఎపిఎస్పిడిసిఎల్ మొబైల్ యాప్ పై అవగాహన పెంపొందించండి
సమీక్షా సమావేశంలో సిఎండి కె. సంతోష రావు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలనేలక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు కోరారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం సంస్థ అధికారులతో ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అధికారులు, సిబ్బంది మెరుగైన సేవలను అందించాలన్నారు. విద్యుత్ అంతరాయాలపై సర్కిల్, డివిజన్, సబ్-డివిజన్, సెక్షన్ స్థాయిల్లో సంబంధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ, వాటిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారులకు సేవలందించడంలో అలసత్వాన్ని దరిచేరనీయవద్దని హెచ్చరించారు. సంస్థ పరిధిలో విద్యుత్ ప్రమాదాల నివారణకు వినియోగదారుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం వుందన్నారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా వుండాలని, వర్షం కురిసే సందర్భాల్లో విద్యుత్ స్తంభాలను తాకరాదనే అంశాలపై వినియోగదారులకు అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా రైతుల పొలాల్లో



లూజు లైన్లను గుర్తించినట్లయితే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ అంశాలపై జన సమూహం ఎక్కువగా వుండే ప్రాంతాల్లో తరచూ అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదారులను చైతన్యవంతం చేయాలని కోరారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులను త్వరితగతిన విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా అన్ని కేటగిరీల సర్వీసులను సకాలంలో విడుదల చేయాలని సూచించారు. సంస్థ పరిధిలో ట్రాన్స్ ఫార్మర్ ఫెయిల్యూర్స్ ను తగ్గించేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ట్రాన్స్ ఫార్మర్లు మరమ్మతుకు గురైతే వెంటనే మార్చాలని ఆదేశించారు. ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ఎక్కువగా వున్నట్లయితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా సంస్థ పరిధిలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ వున్న విద్యుత్ బకాయిలను వసూలు చేసేందుకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఎపిఎస్పిడిసిఎల్మొబైల్ యాప్ ను సరళతరంగా వుండే విధంగా అభివృద్ధి చేశామని, ఈ అంశంపై వినియోగదారుల్లో అవగాహన పెంపొందించాలన్నారు. వినియోగదారులు గూగుల్ ప్లేస్టోర్ ద్వారా మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని, సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని వివరించారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, చాట్ బోట్, 91333 31912 నంబరుతో వాట్సాప్ చాట్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ఫైనాన్స్(ఎఫ్ఎసి) వై. లక్ష్మీ నరసయ్య, డైరెక్టర్, ప్రాజెక్ట్స్ (ఎఫ్ఎసి)పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, పి.హెచ్. జానకిరామ్, కె. ఆదిశేషయ్య, ఆర్.పద్మ, ఎస్. శోభావాలెంటీనా, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, కృష్ణారెడ్డి, మురళి, శ్రీకాంత్, సురేంద్ర రావు, శ్రీనివాసులు, ఇస్మాయిల్, సూపరింటెండింగ్ ఇంజనీర్లు సురేంద్ర నాయుడు, విజయన్, రమణ, ఉమాపతి, సంపత్ కుమార్ తో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## బంగారుపాళ్యం సాంఘిక,గిరిజన సంక్షేమ హాస్టల్లను సందర్శించిన జిల్లా జనసేన పార్టీ నాయకులు ఎం మహేష్ స్వేరో బృందం

బంగారుపాళ్యం సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 8.

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని సాంఘిక,గిరిజన సంక్షేమ హాస్టల్ ను జిల్లా జనసేన పార్టీ నాయకులు మహేష్ స్వేరో తన అనుచర బృందం గురువారం సందర్శించారు. గత రెండు రోజుల క్రితం భారీ వర్షాల కారణంగా బంగారుపాల్యంలో స్థానికంగా ఉన్నటువంటి ఎస్సీ సంక్షేమ బాలికల హాస్టల్ ఎస్టి బాలుర హాస్టల్ నందు వర్షపు నీరు చేరి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం మీడియా ద్వారా తెలుసుకొని వెంటనే సంబంధింత అధికారులతో ఫోన్లో మాట్లాడి రెండు వసతి గృహాలను సందర్శించారు. ఈ క్రమంలో ఎం మహేష్ స్వేరో మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల నుంచి వచ్చి వసతి గృహాల్లో చదువుకుంటున్న వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని విద్యార్థులకు సురక్షిత వసతి గృహాన్ని నిర్మించడమో లేక అనుకూల మైన భవనాల్లోకి మార్చడమో చేయాలని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ దృష్టికి తీసుకెళ్లి సత్వర చర్యలు తీసుకునేలా జనసేన పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ విషయంలో అధికారులు సానుకూలంగా స్పందించారని తెలిపారు.విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు



కావాలన్నా జనసేన పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బంగారుపాల్యం మండల ఉపాధ్యక్షులు బాలు,తవణంపల్లి అజిత్, శ్రీరాములు, స్వేరో నాయకులు యువరాజ్ స్వేరో, పిఎస్పికే తేజ,బీఎస్పీ మండల ప్రెసిడెంట్ హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సత్య ఇన్ఫోటెక్ పై చర్యలు తీసుకోవాలి : విద్యార్థి సంఘాలు డిమాండ్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

సత్య ఇన్ఫోటెక్ ఎన్రోల్ రద్దు చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని దళిత విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎస్ వి యూనివర్సిటీ ఇన్చార్జి విసి డాక్టర్ సిహెచ్ అప్పారావు ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో సత్య ఇన్ఫోటెక్ పేరుతో అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే సత్య ఇన్ఫోటెక్ పర్మిషన్ ఇవ్వరాదని కోరారు. సత్య ఇన్ఫోటెక్ పేద విద్యార్థుల దగ్గర నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తూ ఆన్లైన్ క్లాసులని చెబుతూ మోసం చేస్తున్నారు. విద్యార్థులకు ఒక్క రోజు కూడా ఆన్లైన్లో క్లాసులు చెప్పకుండా ఆరు నెలలు తర్వాత సర్టిఫికెట్ చేస్తున్నారు. విద్యార్థికి ఇంటెన్షిప్ పైన అవగాహన లేకుండా సర్టిఫికెట్ కోసం ప్రతి విద్యార్థి నుండి 4000 నుంచి 8000 రూపాయలను వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్ షిప్ పైన అవగాహన లేకుండా బంగారు భవిష్యత్తు కోల్పోతున్నారు. కావున తక్షణమే సత్య ఇన్ఫోటెక్ పై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ప్రైవేటు కాలేజీలు ప్రిన్సిపాల్ కు రద్దుచేసి సమాచారం లెటర్ ల ద్వారా పంపాలని కోరారు. సత్య ఇంటెన్షిప్ ప్రోగ్రాంను రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాలు భారతీయ దళిత విద్యార్థి సేన



వ్యవస్థాపకుడు కొండ యుగంధర్, బీడీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెడి ప్రసాద్, ఏపీ వీహెచ్ఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు రూకేష్, విద్యార్థి నాయకులు ముని, నరేష్, సాయి, దినేష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చొరవతో విద్యార్థులకు బస్సు సౌకర్యం

కుప్పం ఆగస్టు 8 సూర్య వాస్తవం

గుడిపల్లి మండలం ఓ ఎన్ కొత్తూరు పంచాయతీకి చెందిన కొండ సముద్రం గ్రామంలో సుమారు 50 కుటుంబాలు ఉన్నాయి.ఆ గ్రామం





లో విద్యార్థులు 30 మంది పైగా ఉన్నారు.ఈ గ్రామానికి దశాబ్దలకాలంగా బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి బస్సు ఎక్కేవారు. దీంతో గుడిపల్లి మండల మాజీ జడ్పిటిసి పి.బేటప్ప నాయుడు ఈ విషయాన్ని గత నెలలో కుప్పం పర్యటనకు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ముఖ్యమంత్రి ఆ గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి హామీ మేరకు గురువారం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి కొండ సముద్రం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన 40 రోజులకే తమ కొండ సముద్రం గ్రామానికి సర్వీసు కల్పించడంతో ఆ గ్రామస్తులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కు, గుడిపల్లి మాజీ జెడ్పిటిసి బేటప్ప నాయుడు, ఆ మండలం టిడిపి అధ్యక్షుడు బాబు నాయుడుకు ఆర్టీసీ అధికారులకు, కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవ చూపించడం వల్లే తమ గ్రామానికి బస్సు సౌకర్యం కలిగిందని విద్యార్థులు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు టి. రామచంద్రుడు ఆ పార్టీ నేతలు సత్తెప్ప నాయుడు, రవీంద్ర నాయుడు, జనసేన పార్టీ నేతలు ప్రభు, పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాసులు నాయుడు, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# 18 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

శేషాచలం అటవీ పరిధి అన్నమయ్య జిల్లా సానిపాయ ప్రాంతంలో 18



ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని ఒక స్మగ్లర్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్సు ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనల మేరకు ఆర్ఎస్ఐ వై.విశ్వనాథ్ గురువారం సానిపాయ బేస్ క్యాంపు నుంచి కూంబింగ్ చేపట్టారన్నారు. గుర్రపుబాట వైపు ఉన్న వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతుండగా రాజంపేట వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో మాదిరెడ్డిగారిపల్లి సమీపంలో కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారన్నారు. వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా టాస్క్ ఫోర్స్ పోలీసులను చూసి దుంగలను పడేసి చెట్ల పొదల మధ్య పారిపోయారన్నారు. వారిని వెంబడించి ఒక వ్యక్తిని పట్టుకున్నామన్నారు. పట్టుబడ్డ స్మగ్లర్ తమిళనాడు, తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు తాలూకాకు చెందిన దొరైస్వామి (47)గా గుర్తించామన్నారు. పారిపోయిన వాటి కోసం గాలిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సీఐ జీ.శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు.

## ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం

వీ.కోట సూర్య వాస్తవం: ఆగస్టు.

కుప్పం ఆర్టీసీ డిపోకు చెందిన బస్సుకు వీకోట మండలం ముదరందొడ్డి వద్ద బుధవారం



పెను ప్రమాదం తప్పింది. రన్నింగ్ లో బస్సు వెనక వైపు ఉన్న చక్రం ఊడిపోయింది. డ్రైవర్ అప్రమత్తతతో బస్సును రోడ్డు పక్కన నిలిపివేశారు. పాత కాలం నాటి బస్సులను గ్రామీణ ప్రాంతాలకు నడపడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ప్రమాదం జరిగితే ఆ బాధ్యత ఎవరిదంటూ ప్రశ్నిస్తున్నారు. ఫిట్నెస్ కలిగిన బస్సులను నడపాలని కోరుతున్నారు.

## కుప్పం డిఎస్పి ని కలిసిన కళ్యాణ్ ఫౌండేషన్ అధినేత పవన్

కుప్పం ఆగస్టు 8 సూర్య వాస్తవం

కుప్పం డి ఎస్ పి బి. పార్థసారథి ని శాంతిపురం మండలం గుండి శెట్టిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణ్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఎం పవన్ కళ్యాణ్ గురువారం డి.ఎస్.పి




కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కళ్యాణ్ ఫౌండేషన్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా చేపడుతున్న సేవా కార్యక్రమాలు గురించి డిఎస్పి కి కళ్యాణ్ తెలియజేశారు. కళ్యాణ్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు చాలా బాగున్నాయయని డి ఎస్ పి బి. పార్థసారథి అభినందించారు. అనంతరం కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ అధినేత డాక్టర్ ఏం పవన్ కళ్యాణ్ డి ఎస్ పి పార్థసారథిని దుశ్యాలువ కప్పి సన్మానించారు.

## బి ఆర్ డి హాస్పిటల్ లో సంతాన సాఫల్య వైద్య శిబిరం ఏర్పాటు

కుప్పం ఆగస్టు సూర్య వాస్తవం


కుప్పం బి ఆర్ డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వంధత్వంతో బాధపడుతున్న జంటల కోసం సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 11 న బెంగళూరుకు చెందిన నోవా ఐ వి ఎఫ్ సెంటర్ కు చెందిన డాక్టర్ లావణ్య, కుప్పం బిఆర్ డి మల్టీ స్పెషాలిటీ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత ల ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు కానుంది. తమకు పిల్లలు కలగలేదని ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్న దంపతులకు ఈ వైద్య శిబిరం అపూర్వ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ముఖ్యంగా పిల్లలు కలగలేదని సంతానం వైఫల్యం కలుగుతున్న జంటలు నెలసరి సక్రమంగా లేనివారు అధిక బరువు ఉన్నవారు రిపోర్టు సక్రమంగా ఉన్న గర్భం దాల్చలేకపోతున్న లక్షణాలున్న వారికి ఈ శిబిరంలో వైద్యుల సలహాలు సూచనలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. సంతానం లేక ఇబ్బంది పడుతున్న దంపతుల కోసం ఈ సువర్ణ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.






## మిస్టర్ బచ్చన్..కొత్త ప్రపంచంలోకి వెళతారు

హరీశ్ శంకర్ దర్శకత్వంలో మాస్ హీరో రవితేజ నటించిన చిత్రం 'మిస్టర్ బచ్చన్' భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హరీశ్ శంకర్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమా విశేషాలను పంచుకుంటున్నారు. 'బాలీవుడ్ మూవీ 'రైడ్'కు రీమేక్‌గా 'మిస్టర్ బచ్చన్' తెరకెక్కినప్పటికీ ఒరిజినల్ కథకు దీనికీ పోలిక ఉండదు. 70 శాతం మార్పులు చేశాం. లవ్ స్టోరీ ప్రధానంగా దీన్ని తెరకెక్కించాం. కచ్చితంగా ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ ఓ కొత్త ప్రపంచంలోకి వెళ్తారు. హీరో చాలా ఎనర్జిటిక్‌గా ఉంటాడు. పాటలు కలర్‌ఫుల్‌గా ఉంటాయి. డైలాగులు ఎప్పటికీ గుర్తుపెట్టుకునేలా ఉంటాయని చెప్పారు. ఇక పవన్ కల్యాణ్‌తో తీస్తోన్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' గురించి మాట్లాడుతూ ఆ సినిమా ప్రారంభించిన సమయంలో తనపై వచ్చిన ట్రోలింగ్‌పై స్పందించారు. 'తెరి' రీమేక్ (ఉస్తాద్ భగత్‌సింగ్) ఆపేయమని నన్ను ట్రోల్ చేస్తూ 2లక్షల 68వేల నెగెటివ్ ట్వీట్స్ వచ్చాయి. రికార్డు ఇది. ఏ దర్శకుడి మీద ఈ స్థాయిలో ట్రోలింగ్ ఎటాక్ జరగలేదు. అయినా నేను సినిమా తీయడం ఆపలేదు. ఆ టీజర్ విడుదలయ్యాక నన్ను ట్రోల్ చేసిన వాళ్లందరూ సారీ చెప్పారు' అని హరీశ్ శంకర్ అన్నారు. ఇక ఇటీవల తాను పవన్ కల్యాణ్‌ను కలిసినట్లు ఆయన వెల్లడించారు. సినిమాలు పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నారని.. త్వరలోనే దీని మిగిలిన షూటింగ్‌ను ప్రారంభిస్తామన్నారు.




## హరిహరవీరమల్లులో అనుపమ్ ఖేర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మరో అదనపు ఆకర్షణ తోడైంది. లెజెండరీ నటులలో ఒకరైన అనుపమ్ ఖేర్ హరి హర వీరమల్లు'లో భాగమయ్యారు. ఈ చిత్రంలో ఆయన అత్యంత విలువైన పాత్ర పోషిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారిగా లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్ తో తెరను పంచుకోబోతున్నారు. ఈ ఇద్దరు అగ్ర నటుల కలయికలో వచ్చే సన్నివేశాలు సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అభిమానులను ఎంతగానో అలరిస్తాయని నిర్మాతలు చెబుతున్నారు. 'హరి హర వీరమల్లు' చిత్రం జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతిని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



ఇటీవల జ్యోతి కృష్ణ 'హరి హర వీరమల్లు' చిత్ర దర్శకత్వ బాధ్యతలను తీసుకొని, సినిమాపై అంచనాలను పెంచే ప్రత్యేక టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న పవన్ కళ్యాణ్ అభిమానులు, ప్రత్యేక టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో, రెట్టింపు ఉత్సాహంతో మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస ఈ చిత్రం యొక్క మిగిలిన భాగం చిత్రీకరణ పూర్తి చేయడం కోసం సాంకేతికత బృందంలో చేరారు. లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి మరియు వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్, బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ వంటి దిగ్గజాలు ఈ అద్భుత చిత్రం కోసం పని చేస్తున్నారు. ఏ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే మిగిలిన భాగం చిత్రీకరణను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం చిత్రబృందం లొకేషన్ల వేటలో ఉంది. మరోవైపు నిర్మాణానంతర పనులు ప్రారంభించారు. వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. 'హరి హర వీరమల్లు పార్ట్-1: స్వార్డ్ లబ స్పిరిట్' త్వరలో విడుదల కానుంది. మరిన్ని వివరాలను నిర్మాతలు త్వరలో వెల్లడించనున్నారు.

## ఆ కథ నాకోసమే రాసినట్లుగా ఉంది: తాప్సీ

హసీన్ దిల్‌రుబా'తో 2021లో విజయాన్ని అందుకున్నారు నటి తాప్సీ ఇప్పుడు దీనికి కొనసాగింపుగా తెరకెక్కిన 'ఫిర్ ఆయా హసీన్ దిల్‌రుబా' విడుదలకు సిద్ధంగా ఉంది. ఈనేపథ్యంలోనే తాప్సీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 'హసీన్ దిల్‌రుబా'లో హీరోయిన్ పాత్ర కోసం మొదట వేరే నటిని అనుకున్నారని చెప్పారు. అనుకోని కారణాల వల్ల ఆమె సినిమాలో నటించకపోవడంతో.. తాను ఆ ప్రాజెక్ట్‌లో భాగమయ్యానని చెప్పారు. తానొక విభిన్నమైన కథతో సినిమా చేయాలనుకుంటున్నానని దర్శకురాలు కనికా ధిల్లాన్ ఓసారి నాకు చెప్పారు. ఆ కథ వినేందుకు నేనెంతో ఆసక్తిగా ఉన్నానని ఆమెకు తెలియజేశా. అదే సమయంలో నేను వేరే సినిమా షూటింగ్‌లో బిజీ అయ్యా. ఆ షూట్ పూర్తయ్యేసరికి.. కనికా వేరే నటిని సంప్రదించినట్లు తెలిసింది. వారిద్దరి మధ్య ఒప్పందం కుదిరిందని త్వరలో ఆ సినిమా పట్టాలెక్కనున్నట్లు వార్తలు వచ్చాయి. కొన్ని నెలల తర్వాత కనికా ఫోన్ చేసి.. ఎందుకు? ఏమిటి? అని ప్రశ్నించకుండా స్క్రిప్ట్ నరేషన్ కోసం ఆఫీస్‌కు రమ్మని పిలిచింది. స్క్రిప్ట్ విన్న వెంటనే ఈ కథ నాకోసమే రాసినట్లు అనిపించింది. వెంటనే ఆ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పా' అని తాప్సీ చెప్పారు. ఇందులో తాప్సీ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో యాక్ట్ చేశారు. 2021లో నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడీ చిత్రానికి కొనసాగింపుగా సిద్ధమైన 'ఫిర్ ఆయా హసీన్ దిల్‌రుబా' ఆగస్టు 9న విడుదలకు సిద్ధంగా ఉంది. విక్రాంత్ మస్సే, సన్నీ కౌశల్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు.





## నాగచైతన్య , నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం


### వివరాలు వెల్లడించిన తండ్రి నాగార్జున

టాలీవుడ్ హీరో నాగచైతన్య , నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం జరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలను నటుడు నాగార్జున సోషల్‌మీడియాలో పంచుకున్నారు. నా తనయుడు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం ఈరోజు ఉదయం 9.42 గంటలకు జరిగింది. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకోవడం సంతోషంగా ఉంది. మా కుటుంబంలోకి ఆమెను సంతోషంగా ఆహ్వానిస్తున్నాం. నూతన జంటకు నా అభినందనలు. వీరి జీవితం సంతోషం, ప్రేమతో నిండాలని కోరుకుంటున్నా 8.8.8 అనంతమైన ప్రేమకు నాంది అని నాగార్జున పేర్కొన్నారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందించారు. కొత్త జంటకు శుభాకాంక్షలు తెలిపారు. నాగచైతన్యకు గతంలో నటి సమంతతో పెళ్లయ్యాక కొంతకాలానికి వ్యక్తిగత కారణాల వల్ల వారిద్దరూ విడిపోయారు. చై-శోభిత ఎంతోకాలం నుంచి స్నేహితులుగా ఉన్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. శోభిత ధూళిపాళ్ల 2013లో ఫెమినా మిస్ ఇండియా టైటిల్ విన్నర్‌గా నిలిచారు. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నారు. నాగచైతన్య 'తండేల్'తో బిజీగా ఉన్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో ఇది రూపొందుతోంది.



## హర్మన్‌సేన ఘన విజయం..

### భారత్‌కు మరో కాంస్యం!




పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్ హాకీ టీమ్ కాంస్య పతకం కైవసం చేసుకుంది. గురువారం జరిగిన కాంస్యపోరులో భారత్ 2-1తో స్పెయిన్‌ను ఓడించింది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఈ గెలుపుతో గత టోక్యో ఒలింపిక్స్ 2020లో గెలిచిన బ్రాంజ్ మెడల్‌ను హర్మన్‌సింగ్ సేన నిలబెట్టుకుంది.

ఈ గెలుపుతో భారత గోల్ కీపర్ శ్రీజేష్ తన కెరీర్‌కు ఘన వీడ్కోలు పలికాడు. తన ఆఖరి మ్యాచ్‌లో శ్రీజేష్ అద్భుతంగా గోల్స్‌ను అడ్డుకున్నాడు. భారత్ తరఫున హర్మన్‌ప్రీత్ సింగ్(29వ నిమిషం, 33వ నిమిషం) రెండు గోల్స్ నమోదు చేయగా.. స్పెయిన్ తరఫున మార్క్ మిరాల్లేస్(18వ నిమిషం) ఏకైక గోల్ చేశాడు. హాకీలో భారత్‌కు ఇది 13వ గోల్. తొలి క్వార్టర్స్‌లో ఇరు జట్లు హోరా హోరీగా తలపడటంతో గోల్స్ నమోదు కాలేదు. మ్యాచ్ ఆరంభంలోనే భారత ఫార్వర్డ్ ప్లేయర్ సుఖ్‌జీత్ సింగ్ గోల్ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. బంతిని గోల్‌పోస్ట్‌కు దూరంగా కొట్టాడు. ఆ కాసేపటికే స్పెయిన్‌కు పెనాల్టీ కార్నర్ లభించగా.. గోల్‌కీపర్ శ్రీజేష్ అద్భుతంగా అడ్డుకున్నాడు. అనంతరం భారత్ దూకుడుగా ఆడగా.. స్పెయిన్ అద్భుతంగా డిఫెండ్ చేసింది. దాంతో ఫస్ట్ క్వార్టర్ 0-0తో ముగిసింది. ఒండో క్వార్టర్స్‌లో అటాకింగ్ అప్రోచ్ కనబర్చిన స్పెయిన్.. బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకొని భారత గోల్‌పోస్ట్‌పై దాడి చేసింది. ఈ క్రమంలో లభించిన పెనాల్టీ స్ట్రోక్‌ను స్పెయిన్ మిడ్‌ఫీల్డర్ మార్క్ మిరాల్లేస్ అద్భుతంగా గోల్ కొట్టి 1-0తో ఖాతా తెరిచాడు. ఆ తర్వాత మరింత దూకుడు పెంచిన స్పెయిన్.. బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకుంది. సెకండ్ క్వార్టర్స్ చివర్లో భారత్‌కు రెండు పెనాల్టీ కార్నర్స్ లభించగా.. ఒకటి వృథా చేసుకొని మరొకటి గోల్‌గా మలిచింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ తనదైన శైలిలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి స్కోర్‌ను 1-1తో సమం చేశాడు. మూడో క్వార్టర్‌లో హైడ్రామా చోటు చేసుకుంది. స్పెయిన్‌కు లభించిన పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మల్చగా.. రిఫరీ అనుమతించలేదు. బంతి స్పెయిన్ ఆటగాడి మోచేతిని తాకిన తర్వాత గోల్ పోస్ట్‌లోకి వెళ్లిందని గోల్‌కు నిరాకరించారు. ఆ కాసేపటికే భారత్‌కులభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ గోల్‌గా మలిచి 2-1తో భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. చివరి క్వార్టర్ ఆరంభంలో భారత్‌కు గోల్ చేసే అవకాశం లభించగా.. సుఖ్‌జీత్ సింగ్ వృథా చేశాడు. బంతిని గోల్‌పోస్ట్‌కు దూరంగా కొట్టాడు. స్పానిష్ ప్లేయర్ బలంగా ఢీకొట్టడంతో భారత ప్లేయర్ హార్దిక్ సింగ్ తీవ్రంగా గాయపడ్డాడు. అతను మైదానం వీడగా.. రీప్లేస్‌మెంట్‌గా మన్‌ప్రీత్ బరిలోకి దిగాడు. అనంతరం బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న భారత్.. స్పెయిన్ రక్షణ శ్రేణిని ఛేదిస్తూ గోల్ పోస్ట్‌పైకి దాడి చేసింది. ఆట నాలుగు నిమిషాల్లో ముగుస్తుందనగా.. స్పెయిన్ గోల్ కీపర్ లేకుండా ఎక్స్‌ట్రా స్ట్రోక్ ప్లేయర్‌తో బరిలోకి దిగింది. భారత డిఫెన్స్‌ను చేధిస్తూ ముందుకు సాగిన స్పెయిన్‌కు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్ లభించగా.. భారత గోల్ కీపర్ పీఆర్ శ్రీజేష్ అద్భుతంగా అడ్డుకున్నాడు. స్పెయిన్ రివ్యూ తీసుకున్నా ఫలితం లేకపోయింది. కానీ హర్మన్‌ప్రీత్ కౌర్ తప్పిదం కారణంగా.. స్పెయిన్‌కు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్ లభించగా.. భారత్ అద్భుతంగా అడ్డుకుంది. దాంతో భారత విజయం లాంఛనమైంది.

## వినేష్ ఫోగట్‌కు భారీ ఊరట..!

**ఫైనల్ ఆడే అవకాశం ఇవ్వాలని అప్పీల్**
**అప్పీల్‌ను స్వీకరించిన కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్**
**రజత పతకంపై చిగురించిన ఆశలు**

భారత రెజ్లర్ వినేష్ ఫోగట్‌కు భారీ ఊరట లభించింది. పారిస్ ఒలింపిక్స్ 2024లో అసాధారణ ప్రదర్శనతో మహిళల 50 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో ఫైనల్ చేరిన వినేష్ ఫోగట్.. చివరి క్షణంలో అనర్హత వేటుకు గురైన విషయం తెలిసిందే. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఫైనల్ ఆడకుండా ఆమెను ఒలింపిక్స్ నిర్వాహకులు డిస్ క్వాలిఫై చేశారు. ఈ అనర్హత వేటుపై వినేష్ ఫోగట్.. కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్‌ను ఆశ్రయించింది. రూల్స్ ప్రకారమే నిర్దేశిత బరువుతో సెమీఫైనల్ చేరిన తనకు కనీసం రజత పతకమైనా ఇవ్వాలని లేకుంటే.. ఫైనల్ ఆడే అవకాశం ఇవ్వాలని అప్పీల్ చేసింది. ఈ అప్పీల్‌ను కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ స్వీకరించింది. దాంతో ఆమె రజత పతకంపై ఆశలు చిగురించాయి. కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ వినేష్ ఫోగట్‌కు అనుకూలంగా తీర్పు ఇస్తే రజతం పతకం ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ విభాగం పోటీలు ముగిసాయి. సెమీస్‌లో వినేష్ ఫోగట్ చేతిలో ఓడిన క్యూబా రెజ్లర్ గుజ్మన్ లోపేజ్ ఫైనల్ ఆడింది. బుధవారం అర్థరాత్రి జరిగిన ఫైనల్లో అమెరికా రెజ్లర్ సారా హిల్డర్‌బ్రాంట్ 3-0తో క్యూబా రెజ్లర్‌ను చిత్తు చేసింది. దాంతో ఆమెకు స్వర్ణం దక్కగా.. గుజ్మన్‌కు రజతం దక్కింది. ఫస్ట్ రౌండ్‌లో వినేశ్ ఫోగట్ చేతిలో ఓడిన జపాన్ ప్లేయర్ సుసాకీ కాంస్య పతకం దక్కింది. వినేష్ ఫోగట్ డిస్‌క్వాలిఫై కావడంతో సుసాకీకి రేపిచేజ్ రూపంలో కాంస్యపోరు ఆడే అవకాశం దక్కింది. రెండో ఛాన్స్ రావడంతో వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకర్ 10-0తో ఉక్రెయిన్ ప్లేయర్ ఒక్సానా లివాచ్‌ను ఓడించింది.






## క్వార్టర్స్ చేరిన అమన్ సహ్రావత్..!

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత రెజ్లర్ అమన్ సహ్రావత్ సత్తా చాటాడు. పురుషుల 57 కేజీల ప్రిక్వార్టర్స్‌లో అమన్ 10-0 తేడాతో వాడ్లిమిర్(నార్త్ మాసిడోనియా)ని ఓడించి క్వార్టర్ ఫైనల్ చేరాడు. తొలి రౌండ్ ఆరంభం నుంచే ప్రత్యర్థిపై అమన్ ఆధిపత్యం ప్రదర్శించాడు. తొలి రౌండ్‌లో వాడ్లిమిర్‌ను రెండుసార్లు కిందపడగొట్టి నాలుగు పాయింట్స్ సాధించాడు. ఆ తర్వాత కూడా జోరు కొనసాగించి మరో రెండు పాయింట్స్ రాబట్టాడు. రెండో రౌండ్‌లో కూడా ఇదే జోరు కనబర్చి ప్రత్యర్థిని మట్టికరిపించాడు. మరోవైపు మహిళల 57 కేజీల ప్రిక్వార్టర్స్‌లో అంశుమాలిక్ తీవ్రంగా నిరాశపర్చింది. గురువారం జరిగిన పోరులో 2-7 తేడాతో హెలెన్ లూయిస్(అమెరికా) చేతిలో ఓటమిపాలైంది. తొలి రౌండ్‌లో అమెరికా రెజ్లర్ రెండు పాయింట్స్ సాధించింది. రెండో రౌండ్‌లో ఆమె మరింత జోరు పెంచింది. అంశును రెండుసార్లు కిందపడగొట్టి నాలుగు పాయింట్స్ తన ఖాతాలో వేసుకుంది. భారత్ రెజ్లర్ చివర్లో రెండు పాయింట్స్ రాబట్టినా ఫలితం లేకపోయింది. హెలెన్ ఫైనల్ చేరితే మాలిక్‌కు రెపిచేజ్ రౌండ్ ద్వారా కాంస్య పోరులో పాల్గొనే అవకాశం దక్కుతుంది.

## భారత రెజ్లర్‌పై మూడేళ్ల నిషేధం?

భారత రెజ్లర్ అంతిమ్ పంఘల్‌పై ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్(ఐఓఏ) నిషేధం విధించినట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని తేలింది. పారిస్ ఒలింపిక్స్ 2024 సందర్భంగా ఆమె చేసిన తప్పిదంతో ఐఓఏ క్రమశిక్షణా చర్యలు తీసుకుందని, మూడేళ్ల పాటు అంతిమ్ పంఘల్‌పై నిషేధం విధించారని వార్తలు వచ్చాయి. అయితే అమిత్ పంఘల్‌పై తాము ఎలాంటి నిషేధం విధించలేదని ఐఓఏ అధికారికంగా ప్రకటించింది. మీడియా ప్రతినిధులు ఐఓఏ అధికారుల ప్రతినిధులతో క్రాస్ వెరిఫై చేసుకున్న తర్వాత ఈ తరహా వార్తలను ప్రచురించాలని కోరింది. అంతిమ్ పంఘల్ అక్రిడిటేషన్‌తో ఆమె సోదరి నిశా.. ఒలింపిక్ విలేజ్‌లోకి ప్రవేశించడం వివాదస్పమైన విషయం తెలిసిందే. పారిస్ ఒలింపిక్స్‌లో అంతిమ్ పంఘల్ మహిళల రెజ్లింగ్ ఫ్రీస్టైల్ 53 కేజీల కేటగిరిలో పోటీపడింది. క్వార్టర్స్‌లో తుర్కియే రెజ్లర్ యెట్‌గిల్ చేతిలో ఓటమిపాలైంది. అనంతరం ఆమె ఒలింపిక్ విలేజ్ బయట ఉంటున్న తన కోచ్‌లు భగత్ సింగ్, వికాస్ హోటల్‌కు వెళ్లింది. తన వస్తువులు కొన్ని ఒలింపిక్ విలేజ్‌లో ఉన్నట్లు సోదరి నిశాకు చెప్పి.. తీసుకురమ్మని కోరింది. అందుకుగాను తన అక్రిడిటేషన్ కార్డును ఇచ్చింది. నిశా ఒలింపిక్ విలేజ్‌లోకి వెళ్లి వస్తువులను తీసుకొస్తుండగా.. సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఆమె నుంచి




వివరణ తీసుకొని పంపించారు. అంతిమ్‌ను కూడా పిలిపించి వివరణ కోరారు. ఈ క్రమంలో అంతిమ్ తన అక్రిడిటేషన్‌ను దుర్వినియోగం చేసినట్లు భావించిన ఒలింపిక్ నిర్వాహకులు దానిని రద్దు చేశారు. ఈ విషయంలో అంతిమ్‌కు తమ పూర్తి సహకారం అందిస్తున్నామని ఐఓఏ తెలిపింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).